## నేత్రపర్వంగా శ్రీ భవాని సహిత గణపేశ్వరుడి గ్రామోత్సవం



3 లో


సూర్య దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 1 | మార్చి | 2025 | పేజీలు : 17




# మామునూరు ఎయిర్ పోర్ట్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్







## వరంగల్ వాసుల దశాబ్ద కాలం

# కోరిక నేరవేరింది

మామునూరు ఎయిర్ పోర్ట్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

సీఎం రేవంతన్న కష్టం... వరంగల్ జిల్లా ప్రజల అదృష్టం

మంత్రి కొండా సురేఖ

సూర్య ఉమ్మడి బ్యూరో, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లాలోని మామునూరు ఎయిర్పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జిల్లా వాసులకు దశాబ్ద కాలం కోరిక నేరవేరిందని తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. ఇది తమ సీఎం రేవంతన్న, ఉన్నతాధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు వరంగల్ జిల్లా ప్రజల అదృష్టమని ఆమె వ్యాఖ్యానించారు. వరంగల్ జిల్లా వాసులు గాల్లో తేలే వార్త ఇది అని పేర్కొన్నారు. ఓరుగల్లు వాసులు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న కలను నెరవేర్చే మిగతా 2లో..

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా మామునూరు ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు మామూనూరు ఎయిర్ పోర్ట్ ఆపరేషన్‌కి కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి 150 కి.మీ పరిధిలో మరో ఎయిర్ పోర్ట్ ఉండకూడదని గతంలో జీఎంఆర్ తో సంస్థతో ఒప్పందం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు జీఎంఆర్ తో ప్రత్యేకంగా చర్చలు జరిపారు మిగతా 2లో..

మామునూర్ కు మళ్లీ రెక్కలు రానున్నాయి


32 సంవత్సరాల క్రితం మూతపడిన ఎయిర్ పోర్ట్‌కు మళ్లీ రెక్కలు

వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి కేంద్రం అనుమతి

త్వరగా పనులు చేపట్టాలని ఎయిర్‌పోర్ట్ అథారిటీని ఆదేశించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

ఇక ఎయిర్ పోర్ట్ పనులు వేగవంతం

## వేయిస్థంబాల గుడిని సందర్శించిన యూఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నీఫర్ లార్సన్



2 లో

విద్యార్థులు తమ లక్ష్యాలను దృఢ సంకల్పంతో

## కష్టపడి పని చేస్తే విజయం తథ్యం

పద్మ శ్రీ డాక్టర్ కె. బ్రహ్మానందం



2 లో



## సంత్ సేవాలాల్ సేవా మార్గంలో కొనసాగాలి

పురాతన సంస్కృతీ, సాంప్రదాయాలను కాపాడుకోవాలి

రాష్ట్ర మంత్రి సీతక్క

సేవాలాల్ జయంతి వేడుకలకు వేరువేరుగా హాజరైన మంత్రి, కలెక్టర్

5 లో



వేయిస్థంబాల గుడిని సందర్శించిన యూఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నీఫర్ లార్సన్



హనుమకొండ, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ లోని చారిత్రక వేయిస్తంబాల గుడిని హైదరాబాద్ లోని యూఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నీఫర్ లార్సన్ శుక్రవారం సందర్శించారు. ఆలయ సందర్శనకు వచ్చిన యూఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నీఫర్ లార్సన్ కు ఆలయ అర్చకులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో రుద్రేశ్వర స్వామికి అభిషేకం నిర్వహించారు. అర్చకులు ఆశీర్వాచనాలు అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు పూలమాల,శాలువలతో యూఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నీఫర్ లార్సన్ ను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఫోర్ట్ వరంగల్ ను సందర్శించారు. యూఎస్ కాన్సుల్ జనరల్ వెంట పర్యాటక శాఖ జిల్లా అధికారి శివాజీ, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్యకిరణ్, హనుమకొండ తహసీల్దార్ శ్రీపాల్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వరంగల్ వాసుల దశాబ్ద కాలం కోరిక నేరవేరింది

మొదటి పేజీ తరువాయి..

దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేగంగా అడుగులు వేసిందన్నారు. మామునూరు ఎయిర్ పోర్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చాక మంత్రి కొండా సురేఖ శుక్రవారం మీడియా కు ఒక ప్రకటన విడుదల చేశారు. మమునూరు ఎయిర్ పోర్టు నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం హర్షణీయం అన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ అంశంపై తీవ్రంగా చేసినట్టు చెప్పారు. మామునూరు విమానాశ్రయాన్ని అతి త్వరగా అందుబాటులోకి తీసుకురానున్నట్టు ఆమె వెల్లడించారు. ఈక్రమంలోనే మామునూరు ఎయిర్ పోర్టుకు సంబంధించిన భూసేకరణ విషయంలో తమ ప్రాంత ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున సహకారం అందించారని చెప్పారు. మామునూరు ఎయిర్ పోర్టును అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రేవంత్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందని కొనియాడారు. జిల్లా మంత్రిగా తాను జిల్లాకు చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి మామునూరు ఎయిర్పోర్టు ఏర్పాటుకు సంబంధించిన భూసేకరణ నిమిత్తం స్థల పరిశీలన పలుమార్లు చేసినట్టు చెప్పారు. ఆ సందర్భంలో గాడిపల్లి గుంటూరుపల్లి, నక్కలపల్లి గ్రామస్తులతో మంత్రి హోదాలో సమావేశమై విమానాశ్రయ ఏర్పాటుకు కావల్సిన 253 ఎకరాల భూసేకరణ నిమిత్తం రైతులతో సంప్రదింపులు జరిపినట్టు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే వరంగల్ జిల్లా మొత్తం పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మామునూరు ఎయిర్ పోర్ట్‌కు

# కేంద్రం గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాయి..

దీంతో మామునూరుకు జీఎంఆర్ అంగీకారం తెలిపింది. జీఎంఆర్ అంగీకారం తెలపడంతో మామునూరు ఎయిర్ పోర్ట్ పనులు చేపట్టేందుకు పౌరవిమానయాన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీని కేంద్రమంత్రి ఆదేశించారు.

**ఇక ఎయిర్ పోర్ట్ పనులు వేగవంతం..**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవతో వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్ కల సాకారమైందని మంత్రి కోమట్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి రావడంతో ఎయిర్‌పోర్ట్ పనులు వేగవంతమవుతాయని అన్నారు. ఎయిర్‌పోర్ట్ కు కేంద్రం అనుమతి తెలపడం పట్ల మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు కేంద్ర పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

**కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు లేఖలు ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

వరంగల్ ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరునుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు లేఖలు అందజేసి విజ్ఞప్తి చేసిన






విషయాన్ని గుర్తు చేశారు.

**మామునూరు కు మళ్లీ రెక్కలు రానున్నాయి...**

మామునూరు ఎయిర్‌పోర్ట్ విస్తరణకు అవసరమైన 256 ఎకరాల భూసేకరణకు రూ.205 కోట్లు విడుదల చేస్తూ తెలంగాణ ప్రభుత్వం గతంలోనే జీవో విడుదల చేసింది. ఎయిర్‌పోర్ట్ కట్టడానికి సంబంధించి డిజైన్లతో కూడిన డీపీఆర్ను సిద్ధం చేయాలని ఎయిర్‌పోర్ట్ అథారిటీకి రోడ్లు, భవనాల శాఖ లేఖ రాసింది. మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి.మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుంది. ఇప్పటికే ఎయిర్‌పోర్ట్ పరిధిలో 696 ఎకరాల భూమి ఉంది. ఆ భూమికి అదనంగా మరో 253 ఎకరాల భూమిలో కొంత రన్వే విస్తరణ, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), టెర్మినల్ బిల్డింగ్, నేవిగేషన్ ఇన్స్ట్రుమెంట్ ఇన్స్టలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు రోడ్లు, భవనాల శాఖ వివరించింది. నిజాం కాలంలో మామునూరు నుంచి వాయుదూత్ విమానాలు నడిచేవి. భారత్, చైనా యుద్ధ టైంలో కీలక సేవలు అందించాయి.

**32 సంవత్సరాల క్రితం మూతపడిన...**

సుమారు 32 సంవత్సరాల కిందట మూతపడిన మామునూరు ఎయిర్ పోర్ట్ కు మళ్లీ 'రెక్కలు' రానున్నాయి. అప్పుడప్పుడు శిక్షణ ఎయిర్ క్రాఫ్ట్ నడుస్తున్న మామునూరు ఎయిర్ పోర్ట్ నుంచి మళ్లీ విమానం ఎగరనుంది.

## విద్యార్థులు తమ లక్ష్యాలను దృఢ సంకల్పంతో

# కష్టపడి పని చేస్తే విజయం తథ్యం

కాజిపేట, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు తమ లక్ష్యాలను నిరం తరం అనుసరించి ధృడ సంకల్పం , కష్టపడి పని చేస్తే విజయాన్ని తప్పక సాధిస్తారని పద్మశ్రీ డాక్టర్ కె. బ్రహ్మానందనం అన్నారు. శుక్రవారం ఎన్ఐటి వరంగల్ లో స్ప్రింగ్ స్ప్రి 25 వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి వేడుకలకు ముఖ్య అతిథిగా పద్మశ్రీ డాక్టర్ కె. బ్రహ్మానందం హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఐటి వరంగల్ లో తాను పొందిన ఆదరణకు ఆనందం గా ఉంద న్నారు. శ్రోతల్లో ఉన్న ప్రతిభా శాలి విద్యార్థులలో భవిష్యత్తులో కలామ్స్,







బ్రహ్మానందంలు ఉండబోతున్నారని తె లిపారు. విద్యార్థులు ఆరోగ్యాన్ని ప్రధానంగా పరిగణించాలన్న ప్రాముఖ్యతను వివరించారు. ఆరోగ్యకరమైన ఆలోచనలు ఉన్న మనిషి మంచి పనులు చేయగలడని పేర్కొన్నారు. మంచి చేద్దాం... మంచిగా జీవిద్దాం... ఆనందంగా ఉండండి అని సందేశం ఇచ్చారు. దేశం నలుమూలల నుండి విద్యార్థులు పాల్గొని సంగీతం, నృత్యం, నాటకం , ఇతర సంస్కృతిక పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొపెసర్ బిద్యాధర్ సుబద్ధి స్ప్రింగ్ స్ప్రి25 ఉత్సవానికి తన శుభాకాంక్షలు తెలిపారు.



## మదర్స్ ల్యాండ్ హై స్కూల్ లో

# సైన్స్ డే సంబరాలు

నర్సంపేట,ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట పట్టణంలోని మదర్స్ ల్యాండ్ హైస్కూల్లో సైన్స్ డే సందర్భంగా శుక్రవారం రోజున వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ మరియు సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాలను చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పాసికంటి రమేష్, ప్రిన్సిపల్ నవిత సి వి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించారు. విద్యార్థినీ విద్యార్థులు తోటి విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిట్స్ ని తిలకించారు. అనంతరం విద్యార్థులకు ఉపయోగపడే విధంగా వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు, మరియు క్విజ్ పోటీలను నిర్వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు పాఠశాల యాజమాన్యం. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జాతీయస్థాయి సీనియర్ లెవెల్ షూటింగ్ బాల్ క్రీడలకు సాంబరాజు ఎంపిక



జఫర్ గడ్, ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని కోణాయిచలం గ్రామానికి చెందిన చంద సాంబరాజు జాతీయస్థాయి సీనియర్ లెవెల్ షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైనట్లు జనగామ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల హైదరాబాద్లో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ షూటింగ్ బాల్ పోటీల్లో సాంబరాజు ప్రతిభ కనబడ్చి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు వచ్చే నెల మార్చి 1 తేదీ నుంచి నల్గొండ జిల్లాలో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబడ్చి అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావాలని కోరారు. కాగా వీరిని జనగామ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ ఇనుగాల యుగేందర్ రెడ్డి , అధ్యక్షుడు మంద రమేష్, ఉపాధ్యక్షుడు బొజ్జపల్లి సుభాష్ , పీఈటి లు దిలీప్,రాజు, అనిత, గ్రామస్తులు అభినందించారు.

# జిల్లా వ్యాప్తంగా త్రాగునీరు సరఫరాకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

కేసముద్రం,ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ (సూర్య): జిల్లావ్యాప్తంగా త్రాగు నీరు సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, మున్సిపల్ సంబంధిత యంత్రాంగం పకడ్బందీ ప్రణాళికతో వ్యవ హరించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. శుక్రవారం కేసముద్రం మండలం, రంగాపురం గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీని జిల్లా కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ కి వెంటనే మరమ్మతులు చేసి ప్రజలకు త్రాగునీరు అందించుటలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.వేసవికాలం నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అందించే త్రాగునీరు సరఫరాకు ఆటంకం లేకుండా ఇప్పటికే సంబంధిత సిబ్బంది అందరికీ తగు ఆదేశాలు జారీ చేశామని,చిన్న చిన్న మరమ్మత్తులు ఏమైనా ఉంటే వెంటనే పరిష్కరించాలని, మున్సిపల్ పరిధి, గ్రామపంచాయతీ పరిధిలలో మిషన్ భగీరథ, ఇతర హ్యాబిటేషన్స్ ద్వారా సరఫరా అయ్యే త్రాగునీరును నిరంతరం పరిశీలిస్తూ ఉండాలనీ సూచించారు,ప్రతిరోజు గృహాలకు, హాస్టళ్లకు షెడ్యూలు ప్రకారము మంచి నీటిని సరఫరా చేయాలని అన్నారు.క్షేత్రస్థాయిలో గ్రామ పంచాయతీ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, మిషన్ భగీరథ ఇంజనీరింగ్



సిబ్బందితో ప్రతిరోజు సమన్వయం చేసుకుంటూ ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్,మిషన్ భగీరథ ఈఈ లక్ష్మారెడ్డి సంబంధిత సిబ్బంది ఉన్నారు.



# నేత్రపర్వంగా శ్రీ భవాని సహిత గణపేశ్వరుడి గ్రామోత్సవం



## పురవీధుల గుండా కొనసాగిన ఊరేగింపు

## పెద్ద ఎత్తున స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

గణపురం రూరల్, ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శివ కళ్యాణ మహోత్సవం అనంతరం శుక్రవారం సాయంత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరుని గ్రామోత్సవం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహిళల కోలాటాల మధ్య ఊరేగింపు నేత్రపర్వంగా కొనసాగింది.ఊరేగింపు మండల కేంద్రంలోని పురవీధుల్లో కొనసాగింది ఈ సందర్భంగా భక్తులు శ్రీ భవాని సహిత గణపేశ్వరుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఊరేగింపు



సందర్భంగా భక్తులకు ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, విజయ్ కుమార్ ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.





## సరస్వతి పుష్కరాల ఏర్పాట్లు

# వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



కాళేశ్వరం ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాలేశ్వరంలో మే నెలలో జరిగే సరస్వతి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లుపై రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూ ఎస్, దేవాదాయ, విద్యుత్ శాఖల అధికారులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్, పంచా యతి రాజ్ ఇంజినీరింగ్ విభాగం, మిషన్ భగీరథ, దేవస్థానం ఇంజినీరింగ్ విభాగం విద్యుత్ పనులు పూర్తి చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. త్వరలో ఎన్నికల కోడ్ ముగియనున్నందున పనులు సత్వరమే చేపట్టేలా అన్ని శాఖల అధికారులు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాలో జరిగే సరస్వ తి పుష్కరాలు అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉన్నందున, అన్ని ఏర్పాట్లు ఏప్రిల్ నెలాఖరు నాటికి పూర్తిచేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశిం చారు.. పుష్కరాల కోసం చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై దిశానిర్దేశం చేశారు. యాత్రి కులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు క్రమబద్ధంగా పూర్తి చేయాలి అన్నారు. ముఖ్యంగా స్నానఘట్టాలు, రహదారులు, తాగునీటి సరఫ రా, శానిటేషన్, విద్యుత్, భద్రత, పార్కింగ్ వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పుష్కరాల నిర్వహణను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లుపై ఆయా శాఖల అధికారులు నిరాటంకంగా పర్యవేక్షణ చేయాలని, పనుల ప్రగతిపై ఎప్పటికప్పుడు సమగ్ర నివేదిక అందచేయాలని అధికారులకు సూచించారు.ఈ టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్ ఈఈ తిరుపతి, పిఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ నిర్మల, విద్యుత్ శాఖ డీఈ పాపిరెడ్డి, దేవాదాయ శాఖ డిఈ, దేవస్థానం కార్య నిర్వహణ అధికారి, తహసీల్దార్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బకాయిలు చెల్లించాలి

### డిఎంకు వినతి పత్రం అందజేసిన

### విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగులు



తొర్రూర్ ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య) : ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ శుక్రవారం తొర్రూర్ డిపో మేనేజర్ పద్మావతి కి బకాయిల వివరాలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులు గట్టు ప్రభాకర్,జి. రాంచంద్రయ్య, సోమన్న లు మాట్లాడుతూ డిపో లో సుమారు 130 మందికి పైగా ఉన్నారని వీరికి 2017 నుండి పి ఆర్ సి, సవరించిన ఆర్ పి సి, ఈ. ఎల్, గ్రట్యూవిటి,టీ. ఎస్. సి ఎరియర్స్ తదితర బకాయిలు ఒక్కొక్కరికి వారి వారి పే స్కేల్ కు అనుగుణంగా సుమారు లక్ష రూపాయల నుండి రెండు లక్షల వరకు బకాయిలు ఉన్నాయని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని వెంటనే చెల్లింపులు జరిగేలా కోరుకుంటూ వినతిపత్రం ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమం లో టి. వి స్వామి, బి. వెంకటయ్య, ఎల్లయ్య, వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## సర్వే వివరాలను ఆన్లైన్‌లో

# పక్కాగా నమోదు చేయాలి




### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ సూర్య: సర్వ వివరాలను ఆన్లైన్లో పక్కాగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి ఎంపీడీఓలతో డేటా ఎంట్రీ ప్రక్రియపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల (సమగ్ర ఇంటింటి కుటుంబ) సర్వేలో వివరాలను నమోదు కాని కుటుంబాల కోసం ఈ నెల 16 నుంచి 28 వరకు మరోసారి జరిగిన సర్వేలో భాగంగా వచ్చిన వివరాలను వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో, అలాగే మండలాల వారీగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులకు సంబంధించి సర్వే పూర్తి అయ్యిందా, లేదా అని కలెక్టర్ పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, ప్రజాపాలన సేవా కేంద్రాలు, టోల్ ఫ్రీ నంబర్ ద్వారా, అలాగే ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లకి సంబంధించి ౘకలెక్టర్ మాట్లాడుతూ ఎల్1, ఎల్2, ఎల్3 జాబితాలను త్వరగా పరిశీలన పూర్తిచేసి, గ్రామాల వారీగా తుది జాబితాను తయారు చేయాలన్నారు. జాబితాలో ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే ఖచ్చితమైన కారణాలు ఉండాలని తెలిపారు. అర్హుల వివరాలు మాత్రమే ఉండాలని, ప్రభుత్వం నిర్దేశించిన నియమాలకు అనుగుణంగా జాబితాలను తయారు చేయాలని, నిబంధనలను పాటించకుండా అనర్హులను జాబితాలో చేరిస్తే ఆయా పంచాయతీ కార్యదర్శులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సమీక్షలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ మాత్రు నాయక్, ఎంపిడిఓలు, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజం



### గీసుగొండ ఎంపీడీవో కృష్ణవేణి

### పి.ఆర్ ఏఈ నల్ల సుధాకర్ కు ఘన సన్మానం

గీసుగొండ ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య)మండల పంచాయితి రాజ్ ఏఈ గా పదవీ విరమణ పొందిన నల్ల సుధాకర్ ను మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారులు,పంచాయితి కార్యదర్శులు,రెవెన్యూ ఉద్యోగులు ,కార్యాలయ సిబ్బంది శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఈ సంధర్భంగా ఎంపిడిఓ వి.కృష్ణవేణీ, తహసీల్దార్ యం డి రియజుద్దిన్ మాట్లాడుతూ మండలములో జరిగిన అభివృద్ధి పనులలో సుధాకర్ పాత్ర, సహా ఉద్యోగులతో మెలిగిన తీరును నెమరువేసుకున్నారు.ఏఈ సుధాకర్ మాట్లాడుతూ తన ఉద్యోగ కాలంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృత్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమములో డిఈ జ్ఞానేశ్వర్, ఏఈ లు అభిరామ్,వేణు, జె టివో అనిల్ కుమార్ రెడ్డి,యాదగిరి, మినిస్టి రియల్ ఉద్యోగుల సంఘం నాయకులు రవి కుమార్, ఎంపిఓ ఆడేపు ప్రభాకర్,సుపర్ డెంట్ కమలాకర్ అర్ ఐ సాంబయ్య, ఎపిఓ సురేష్ కుమార్, ఎపియం చంద్రకాంత్, షాజహాన్ ,ఏయస్ వో ఉదయ శ్రీ,నిమ్మల శేఖర్,పంచాయితి కార్యదర్శులు,ఈ పంచాం ఇతి ఆపరేటర్‌లు,ఈజీయస్ సిబ్బంది,ఫీల్అసిస్టెంట్లు, కారోబార్ లు,పాల్గొన్నారు.

# నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకోకుంటే చర్యలు తప్పవు



## బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే
## రెవేన్యూ వసూళ్ల పురోగతిపై సమీక్షా సమావేశం

వరంగల్ టౌన్, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ సూర్య: నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకోకుంటే చర్యలు తప్పవని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో రెవెన్యూ వసూళ్ల పురోగతి పై ఆర్ ఐ లతో జరిగిన సమావేశం లో కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భం గా కమిషనర్ ఇప్పటివరకూ జరిపిన వసూళ్ల పురోగతిని ఆర్ ఐ లవారిగా రివ్యూ నిర్వహించి మాట్లాడుతూ ఇటీవల సి డి ఏం ఏ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రతి వార్డు ఆఫీసర్ నుండి అదనపు కమిషనర్ వరకు సూచించిన లక్ష్యాలను చేరుకోకపోతే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారని తెలిపారు. వసూళ్ల తీరు ను తేలికగా తీసుకుంటే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆర్ఐ లు సంబంధిత బిల్ కలెక్టర్ లు ప్రతి రోజు 300 గృహాలను సందర్శించాలని, ఆర్ ఐ లకు ఈ ఆర్థిక సంవత్సరం లో కేటాయించిన మొత్తం లక్ష్యం పై దృష్టి సారించి వసూళ్లు జరపాలని ఆదేశించారు. రెడ్ నోటీసులు జారీ చేసిన చేసిన పన్నులు చెల్లించని యాజమాన్యాల ప్రాపర్టీ సీజ్ చేయాలని అన్నారు. అతి తక్కువ మొత్తం లో వసూళ్లు జరుపుతున్న బిల్ కలెక్టర్ లు, ఆర్ ఐ ల పై రెవెన్యూ ఆఫీసర్ లు ప్రత్యేక దృష్టి సారించి అందుకు గల కారణాలు విశ్లేషించి వసూళ్లలో పురోగతి సాధించేలా చూడాలని అన్నారు. పన్ను చెల్లింపు దారులకు టాక్స్ చెల్లించేలా బల్క్ మెసేజ్ లు పంపించాలని ఇందులో పేమెంట్ లింక్ లు పంపి అట్టి లింక్ ఓపెన్ చేసినట్లయితే చెల్లించాల్సిన పన్ను కనిపించే వెసులుబాటు తో పాటు



ఈ లింక్ ద్వారా పన్ను చెల్లించే సౌకర్యం ఉండాలని అన్నారు. నగర వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం కల్పించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రాపర్టీ టాక్స్ వసూళ్ల లక్ష్యం 117.27 కోట్లు కాగా ఇప్పటివరకు 52.66 కోట్లు అనగా 45.25 శాతం వసూళ్లు జరిగినట్లు అధికారులు తెలిపారు. సమావేశంలో అదనపు కమిషనర్ జోనా ,డిప్యూటీ కమిషనర్లు రవీందర్, రాజేశ్వర్ తోపాటు ఆర్ ఓ లు యూసుఫోద్దీన్, శ్రీనివాస్ ,ఆర్ ఐ లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి నోచుకోని పల్లె దవాఖానాలు

### పనిచేయని పల్లె దావఖానలు
### పట్టించుకోని పాలకులు...ఇబ్బందుల్లో ప్రజలు
### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



టేకుమట్ల ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లాటేకుమట్ల మండలంలో ప్రభుత్వం మంజూరు చేసిన పేద ప్రజల సౌకర్యార్థం నిర్మించిన పల్లె దవాఖానాలు పనిచేయడం లేదని, పూర్తయిన దవాఖానాలు ప్రారంభోత్సవానికి నోచుకోకుండా ఉన్నాయని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన టేకుమట్ల మండల కేంద్రంలో నిర్మాణం పూర్తయిన ప్రారంభానికి నోచుకోని పల్లె దావఖాన భవనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందించడం కోసం పల్లె దావఖానాలుకు సుమారు 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. టేకుమట్లమండల కేంద్రం తో పాటు గరిమిల్లపల్లి , వెలిశాల గ్రామాల్లో అట్టి భవన పనులు పూర్తయిన నేటికీ అట్టి భవనాలను ప్రారంభించకపోవడం దారుణమని ఆయన అన్నారు. భవనం లేక రోగుల అనేక ఇబ్బందులు పడుతున్నారని టేకుమట్ల గ్రామపంచాయతీలోని ఒక గదిలో తాత్కాలిక సేవలు అందించడం మూలంగా సిబ్బంది కూడా అనేక అవస్థలు పడుతున్నారని సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పల్లె దావఖానాల ద్వారా సకాలంలో వైద్య సేవలు అందుతాయి అనుకున్న పేద ప్రజల ఆశలు అడియాశలు అయ్యాయని ఆయన అన్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత పాలకులు పట్టించుకోవడంలేదని ఇకనైనా పాలకులు ,సంబంధిత అధికారులు స్పందించి కాంట్రాక్టర్ కు పెండింగ్ బిల్లులను చెల్లించి, పల్లె దావఖానాలను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ కోరారు.

# సంత్ సేవాలాల్ సేవా మార్గంలో కొనసాగాలి

ములుగు రూరల్, ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్ సూర్య) : సద్గురు సంత్ సేవాలాల్ సేవామార్గంతో బంజారాలు ముందుకు సాగాలని, పురాతన సంస్కృతీ, సాంప్రదాయాలను కాపాడుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమశాఖా మంత్రి దనసరి అనసూయ (సీతక్క) పిలుపునిచ్చారు. శుక్రవారం ములుగులో నిర్వహించిన సేవాలాల్ 286జయంతి వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో సంత్ సేవా లాల్ గుడి నిర్మాణానికి స్థలం కేటాయించి నిధులు మంజూరు చేపించడంతోపాటు త్వరలోనే పనులు ప్రారంభించడం జరిగిందని, కమ్యూనిట్ హల్ అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని మంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం వరాలు కురిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సేవాలాల్ జయంతి వేడుకలకు రూ.2కోట్లు కేటాయించడం సంతోషకరమన్నారు. సేవాలాల్ ఎంచుకున్న భక్తి, విశ్వాసం, నమ్మకంతో వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో పనిచేయాలని కోరారు. మూలాలను మరవద్దని, ఎంత ఎత్తుకు ఎదిగినా జాతి మూలాలు వేష భాషలను మర్చిపోవద్దన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సేవాలాల్ కు



మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో



కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ 18వ శతాబ్ధంలోనే ఎన్నో అవరోధాలను అధిగమించి సంఘ సంస్కర్తగా పనిచేసిన సేవాలాల్ ఆదర్శనీయుడన్నారు. చదువుతోనే ఏ జాతి అయినా బాగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, బాల బ్రహ్మచారి కిషన్ మహరాజ్, బంజారా సంఘం



నాయకులు, కులపెద్దలు పాల్గొన్నారు.



# పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి కలెక్టరేట్ లో పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై అధికారులతో సమన్వయ సమావేశం

హనుమకొండ, ఫిబ్రవరి 28, మేజర్ న్యూ సూర్య: మార్చి 21 నుండి ప్రారంభమవుతున్న పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లను చేస్తున్నట్లు హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో మొత్తం 12010 మంది విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఇందుకుగాను 67 పరీక్షా





కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మార్చి 21 నుండి ఏప్రిల్ 4 తేదీ వరకూ ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకూ పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షల నిర్వహణకు 67మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 67మంది డిపార్ట్మెంట్ అధికారులు, 67 మంది సిట్టింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్లు, ఇతర అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 6339 మంది బాలురు, 5671 మంది బాలికలు మొత్తం 12010 విద్యార్థినీ,విద్యార్థులు హాజరు కానున్నారని పేర్కొన్నారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని విభాగాల శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు, సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చేస్తున్న నిర్వహణ ఏర్పాట్లను వివరించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, డీఎల్పీఓ గంగాభవాని, పోస్టల్ అధికారి పాపాజీ, ఆర్టీసీ ఆర్ఎం ధరమ్ సింగ్, ఏటీవో అన్వర్ హుస్సేన్, విద్యుత్ శాఖ అధికారి గంగారెడ్డి, ఎంవిఐ వేణుగోపాల్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.2

# పరకాల పట్టణాన్ని అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి లక్ష్యం

### పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్

పరకాల ,ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణాన్ని అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి లక్ష్యమని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే రేవురి ప్రకాష్ రెడ్డి అదేశాలమేరకు పలు వార్డులలో పరకాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అధ్యక్షతన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, ముఖ్య అతిథులుగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి, ,ఎఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన, ఎస్ సి వర్గీకరణ తో పాటు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ





పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ ఎంపీపీ ఒంటెరు రామ్మూర్తి, మాజీ కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, పోరండ్ల సంతోష్ కుమార్ , శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కొలుగురి రాజేశ్వరరావు , పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయకమిటి సభ్యులు సోదా రామకృష్ణ,పావుశెట్టి వెంకన్న,బండి సదానందం, ఎం డి రంజాన్ అలీ,నల్లెళ్ల అనిల్ కుమార్,దుబాసి వెంకటస్వామి,పసుల రమేష్, చిన్నల గోనాథ్,బుర్ర రాజ మొగిలి, బండి సదానందం గౌడ్ ,న ల్లెల అనిల్, డాక్టర్ మడికొండ శీను, వేణు రాజు, శివ ,సుమన్, రమేష్ ,పాలకుర్తి శ్రీనివాస్ ,వార్డ్ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు..



## పదవీవిరమణ పొందిన పోలీసులకు సన్మానం

హనుమకొండ, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారులు ఏసీపీ భోజరాజు,ఎస్. ఐ లు సాధిక్ అలీ , రవీందర్, మధు బాబులను శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ అంబర్ కిషోర్ ఝా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీసేవలను నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తాయని పదవీ విరమణ తర్వాత కూడా మీ గౌరవం తగ్గదని, ఆరోగ్యం శ్రద్ధ వహించాలని నిత్యం వ్యాయామం కొరకు కొద్ది సమయాన్ని కేటాయించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, సురేష్ కుమార్, ఏసీపీలు నాగయ్య , సురేంద్ర, సత్యనారాయణ, ఆర్.ఐలు సతీష్ , శ్రీనివాస్, స్పర్జన్ రాజ్ ఆర్. ఎస్. ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

### పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంతోష్ కుమార్




పరకాల, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ సూర్య: శాస్త్రీయ దృక్ప ధాన్ని అలవర్చుకోవాలని పరకాల ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. సంతోష్ కుమార్ అన్నారు. శుక్రవారం పరకాల ప్రభుత్వ డిగ్రి కళాశాలలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.సంతోష్ కుమార్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకొని నూతన పరిశోధనలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్. మల్లయ్య, డాక్టర్ ఎలిశాల అశోక్ డాక్టర్ బి. విజయపాల్ రెడ్డి, డాక్టర్ బి. రామకృష్ణ, అశోక్ మోరేలు మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మహేందర్ రావు, డాక్టర్ భీమ్ రావు, డాక్టర్ జగదీష్ బాబు, డాక్టర్ ఆడెపు రమేష్, డాక్టర్ కల్పన, డాక్టర్ రాజశ్రీ, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ స్వప్న, డాక్టర్ సంజయ్ , సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేందర్ ను పరామర్శించిన బీ.ఆర్.ఎస్ నాయకులు



గీసుగొండ ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గం గీసుగొండ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు పసుల రాజేందర్, పసుల యుగంధర్ తల్లి పసుల శశిరేఖ ఇటీవల మృతిచెందారు.ఈ సందర్భంగా శశిరేఖ చిత్రపటానికి బీ.ఆర్.ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో ఎలుకుర్తి మాజీ సర్పంచ్ పుండ్రు జయపాల్ రెడ్డి, గీసుగొండ మండల ప్రధాన కార్యదర్శి చల్ల వేణుగోపాల్ రెడ్డి,ఎలుకుర్తి సొసైటీ మాజీ చైర్మన్ సద్ది తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకులు ప్రమోద్ , యూత్ మండల ఉపాధ్యక్షులు అభి రెడ్డి పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ పోస్టులకు పిఎస్‌టిటి విద్యార్థులను ఎంపిక చేయాలి



## మంత్రి సీతక్క ను కలిసి మెమోరాండం అందచేసిన పిఎస్ టిటి విద్యార్థులు

పరకాల, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ సూర్య, అంగన్ వాడి టీచర్ పోస్టులకు ఫ్రీ స్కూల్ టీచర్ ట్రేనింగ్ విద్యార్థులను ఎంపిక చేయాలని కోరుతూ పిఎస్టిటి విద్యార్థులు శుక్రవారం మంత్రి సీతక్క ను కలిసి మెమోరాండం అందచేసి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, సాంఘిక సంక్షేమ శాఖ, గురుకులాల్లో దాదాపు 5వేల మంది విద్యార్థులు ఉన్నారని వారు మంత్రి దృష్టికి తీసుక వెళ్లారు. 1979-80 లో ఇంటర్ మీడియట్ కి సమాన అర్హత కలిగిన వృత్తి విద్యా కోర్సు అయిన పిఎస్టిటి ప్రభుత్వ జూనియర్, సాంఘీక సంక్షేమ, గురుకులాల్లో ప్రారంభించారని పేర్కొ న్నారు. దీనికి అనుగుణంగా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్ కోర్సు ఉత్తీర్ణు లైన వారికి ప్రభుత్వ శాఖలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ 1985లో జిఓఎంఎస్ 428/ ఈడిఎన్ జీవో జారి చేసినట్లు తెలిపారు. టీచర్ ట్రేనింగ్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు అంగన్ వాడి టీచర్ ఉద్యోగంలో అర్హత కల్పించారని తెలిపారు. ప్రీ



స్కూల్ టీచర్ ట్రేనింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు అంగన్ వాడి టీచర్ గా తీసుకోవాలని మంత్రి సీతక్కను కోరారు. కార్యక్రమంలో నాగలక్ష్మి, శ్రీలత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# వసూళ్ల పర్వం పై సూర్య ఆరా

## డబ్బు కోసం పార్టీ పేరు తన పేరు వాడుతున్న వారిపై ఆగ్రహం

మంగపేట, ఫిబ్రవరి 28, సూర్య(మేజర్ న్యూస్):గ్రామాల అభివృద్ధికి దోహదపడే ఇసుక క్వారీల నుండి లబ్ధి పొందాలని కొంత మంది స్థానిక నేతలు స్వార్థ పూరితంగా చేస్తున్న వసూళ్ల పర్వంపై మంత్రి సీతక్క తనయుడు రాష్ట యువజన కాంగ్రెస్ సెక్రటరీ దనసరి సూర్య ఆరా తీసి ఆ నాయకులను తీవ్రంగా హెచ్చరించినట్లు సమాచారం. కొంతమంది చోటా మోటా నాయకులు కాంగ్రెస్ పార్టీ పేరు తన పేరు చెప్పి జిల్లా లోని పలు మండలాల్లో ఉన్న ఇసుక ర్యాంప్ లలో డబ్బులు వసూలు చేస్తున్నారని పార్టీ కార్యకర్తల నుండి అందిన సమాచారం మేరకు సూర్య ఇసుక క్వారీలు ఉన్న గ్రామాల ప్రజలను కలుసుకుని వసూళ్లకు పాల్పడుతున్న వారిని గుర్తించే పనిలో ఉన్నట్లు సమాచారం. అందులో భాగంగానే పలు గ్రామాల ప్రజల నుండి అందిన పిలుపు మేరకు ప్రజలతో సమావేశమైన పలు అంశాలపై చర్చించినట్లు స్థానిక ప్రజలు మరియు కొంత మంది కాంగ్రెస్ నాయకులు చర్చించుకోవడం గమనార్హం. ప్రజలతో మమేకమై వారి అభిప్రాయా సేకరణ చేసినట్లు తెలుస్తుంది స్థానిక ప్రజలు చెప్పిన విషయాలను బట్టి ఇసుక ర్యాంప్ లల్లో జరిగే అవకతవకల గురించి తెలుసుకుని అట్టి అంశాలను అదిష్టానానికి మంత్రి సీతక్కకు తెలియజేసినట్లు వినికిడి. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నటువంటి ఇసుక క్వారీల కి సంబంధించి అంతిమంగా గ్రామినాభివృద్ధి జరిగేలా చూడడమే తన బాధ్యత అని ఆయా గ్రామాల ప్రజలకు మాటిచ్చినట్లు తెలుస్తుంది. ఇసుక క్వారీలు ఉన్న గ్రామాల ప్రజలంతా ఒక్కటిగా మెలగాలని ఒకే నెంబర్ క్వారిపై ఇద్దరు ముగ్గురు గ్రూపులుగా ఏర్పడి పోటీతత్వం పోకూడదని పార్టిలకు అతీతంగ అందరు కలిసి కూర్చుని మాట్లాడుకుని ఎకాభిప్రాయం పైన ఉండి ప్రజలు ఆర్థికంగా ఎదుగుతూ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించినట్లు తెలిసింది. ఇసుక క్వారీల నుండి డబ్బులు



వసూలు చేస్తున్న వారికి స్థానికంగా ఉన్న కొంత మంది అధికారులు మీడియా వాళ్ళు కూడా సహాకరిస్తున్నట్లు తెలిసిందని ''సూర్య'' అన్నట్లుగా మండలంలో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇసుక కాంట్రాక్టర్లు కూడా తమ లాభార్జనే కాకుండా ప్రభుత్వం సూచించిన నిబంధనలకు అనుగుణంగా స్థానిక గ్రామాల అభివృద్ధికి సహాయపడాలని తెలపడంతో పాటు ఇసుక ర్యాంపులకు క్వారీలకు సంబంధించి పార్టీ పేరుని గాని సీతక్క పేరుని గానీ తన పేరు గాని వాడుకుని తప్పుడు వ్యవహారాలు చేసే వారు ఎవరైనా వస్తె తనకు సమాచారం ఇవ్వమని కోరినట్లు తెలిసింది. పార్టీ పేరు తన పేరు చెప్పి అక్రమాలకు పాల్పడితే సొంత పార్టీ వారైనా ఉపేక్షించేది లేదని సూర్య హెచ్చరించినట్లు తెలిసింది. ఎవరైనా అలాంటి అక్రమాలకు పాల్పడితే ప్రజలు తన దృష్టికి తీసుకురావాలని కోరినట్లు వినికిడి. పార్టీ పేరు చెప్పి అక్రమాలకు పాల్పడిన వారికి అధిష్టానం చేతిలో శిక్ష తప్పదని ఈ విషయంలో ఆఖరికి తాను తప్పు చేసినట్లు నిరూపించిన ప్రజా వేదికగా శిక్ష అనుభవిస్తా అని సూర్య అన్నట్లుగా స్థానికంగా ఆ పార్టీ వర్గాల్లో విపరీతమైన చర్చ నడుస్తుంది. చెట్టు పేరు చెప్పుకుని కాయలు అమ్ముకోవడమే గాక పార్టీని జిల్లా నాయకత్వాన్ని అప్రతిష్ట పాలు చేసిన ఆ నేతలు ఎవరని వారిపై చర్యలు ఉంటాయా వుండవా అనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

# గ్రామాల అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలి




## గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి

## ప్రతి అంశం ఆన్ లైన్ లో నమోదు చేయాలి

## ట్రైనింగ్ ప్రిన్స్ పాల్ విజయ నాయక్

గీసుగొండ ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య): గ్రామాల అభివృద్ధికి ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకొని అన్ని రంగాల్లో గ్రామాల సమగ్రాభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని హాసన్ పర్తి ట్రైనింగ్ సెంటర్ ప్రిన్స్ పాల్ విజయ నాయక్ అన్నారు.జిల్లాలోని లోని 11 మండలాల నుండి ఎంపిక చేసిన 64 మంది పంచాయతి కార్యదర్శులు,ఈ పంచాయతీ ఆపరేటర్ లకు గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) పై జాతీయ ఆదర్శ గ్రామము గంగదేవిపల్లిలో శుక్రవారం ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విజయ నాయక్ మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధికి రూపొందించిన ప్రణాళికలను ఆన్ లైన్ లో నమోదు చేసిన తరువాత ప్రాధాన్యత క్రమములో పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు.ఇట్టి ప్రణాళికలను కేంద్ర పంచాయతీరాజ్ విభాగం చెందిన అధికారుల పర్యవేక్షణ చేస్తారని తెలిపారు.పంచాయతీ కార్యదర్శులు వారి గ్రామాల్లో నిర్వహిస్తున్న పారిశుధ్య ,ఇతరకార్యక్రమాలను రోజు వారి యాప్ లో నమోదు చేయాలన్నారు. గ్రామాల్లో పని చేస్తున్న అన్ని శాఖల క్షేత్ర స్థాయి ఉద్యోగులను సమన్వయం చేయాలన్నారు.2025-26 ఆర్థిక సంవత్స రా నికి సంబంధించిన జిపిడిపిని ఈ వారం రోజుల్లో పూర్తి చేయాలనీ నర్సంపేట డి యల్ పి వో రాజీవ్ కుమార్ అన్నారు.' సబ్ కి యోజన సబ్ కా వికాస్ ' కింద ప్రారంభించిన ఈ వెబ్ సెట్ లో నమోదు చేసి,రూపొం దించిన ప్రణాళికలను గ్రామసభలో ఆమోదింపజేయాలన్నారు. ఈ డిప్యూటి సీఈఓ సాహితీ మిత్ర,ఫ్యాకల్టీ రవి ప్రకాష్, కర్నాకర్, ట్రైనింగ్ మేనేజర్ కూసం రాజమౌలి, ఎంపీఓ అడేపు ప్రభాకర్,11 మండలాల పంచాయితి కార్యదర్శులు,గంగదేవిపల్లి పంచాయితి కార్యదర్శి సునీత,ఈ పంచాయితి అపరేటర్లు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**పటిష్ట పోలీసు బందోబస్తు నడుమ ప్రశ్నా పత్రాల తరలింపును చేపట్టాలి**

**పరీక్ష కేంద్రాలలో ఎవరికి కూడా మొబైల్ ఫోన్ ల అనుమతి లేదు**

**మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్ చేసుకుంటే రుసుములో 25 శాతం రాయితీ**


**సబ్ రిజిస్టర్ లు ఎల్ఆర్ఎస్ కింద నూతన దరఖాస్తులు స్వీకరించాలి**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్**




జనగామ అర్బన్, ఫిబ్రవరి 28 ,మేజర్ న్యూస్ సూర్య: ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాదులోని సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏఎస్పీ పండరి చేతన్ నితిన్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమావేశంలో పాల్గొన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మార్చ్ 5 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాబోతున్నా యన్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, శిక్షణను పూర్తిచేయాలని, ప్రశ్నపత్రాలు జిల్లాలకు తరలించామని, ప్రశ్నాపత్రాలు స్ట్రాంగ్ రూమ్ ల్లో నుంచి పోలీస్ స్టేషన్లకు పంపించాలన్నారు. ప్రశ్నపత్రాల తరలింపును పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య చేపట్టాలన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశాలను నిర్వహించాలని, అవసరమైన మేర ఫ్లయింగ్ స్క్వార్డులను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. పరీక్షలు నిర్వహించిన సంబంధిత జవాబు పత్రాలను పోస్టల్ ద్వారా పంపే వరకు జిల్లాల్లో అధికారులందరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ను కట్టుదిట్టంగా అమలు చేయాలని, సమీపంలో గల జిరాక్స్ సెంటర్ లను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి, విద్యార్థులను పూర్తిగా తనిఖీ చేశాకే లోపలికి అనుమతించాలని, ఎటువంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా అత్యంత జాగ్రత్తగా పరీక్షలను నిర్వహించాలని సీఎస్ వివరించారు. పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది, విద్యార్థులు ఎవరూ కూడా మొబైల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ ను తీసుకొని రావడానికి వీల్లేదని సిఎస్ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు, మూత్రశాలలు, తదితర మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండాలని, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా సరిపడా ఆర్టీసీ బస్సులను సమయానుగుణంగా నడపాలన్నారు.అదే విధంగా ఎల్ఆర్ఎస్ పై సీఎస్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ – 2020 కింద 25 లక్షల దరఖాస్తులు వచ్చాయని, గత సెప్టెంబర్ 2024లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ మాత్రమే జరిగిందన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందన్నారు. ఎల్ఆర్ఎస్ ఫ్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి, క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా 90 వేల వరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25 శాతం మినహాయింపు ఉంటుందని సమాచారం అందించామన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10 శాతం ప్లాట్లు విక్రయించిన లేఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణయిత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి, క్రమబద్ధీకరణ చేస్తామన్నారు.క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25 శాతం రాయితీ పొందాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ మార్చి 5 నుంచి 25 వరకు జిల్లాలో జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని, ఇంటర్ మొదటి సంవత్సరంలో 4251మంది, రెండవ సంవత్సరంలో 4694 మొత్తం 8945 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు వెల్లడించారు. ఇందుకు గాను 17 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీడియో సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్ రెడ్డి, ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, డీపీవో స్వరూప, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, ఆరోగ్య శాఖ పీఓ రవీందర్ గౌడ్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను క్షేత్ర స్థాయి లో పరిశీలించిన కలెక్టర్




నర్సంపేట, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ (సూర్య): దుగ్గొండి మండలం చాపల బండ గ్రామంలో శుక్రవారం అధికారులతో కలిసి మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను క్షేత్ర స్థాయి లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఉపాధి హామీ కూలీలలతో మమేకమై ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు.అంతే కాకుండా కర్ణాల కుంట లో చేపడుతున్న ఈజీఎస్ పనుల ద్వారా నిర్మిస్తున్న ఫిష్ పాండ్ తవ్వకాల పనులను కలెక్టర్ పరిశీలించారు. కూలీలకు సరైన సౌకర్యాలు కల్పించాలని అర్హులందరికీ ఉపాధి పనులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. త్రాగునీటి కి ఇబ్బంది ఉందనీ బావులు ఏర్పాటు చేస్తే బాగుంటుందని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా,ప్రస్తుతం ఉన్న బావులను పూడికతీత పనులు చేయించాలని డి ఆర్ డి ఓ ను, బావులు లేని ప్రాంతంలో త్రాగునీటి బావులను అద్దెకు ఏర్పాటు చేయాలని ఎంపీడీవో ను ఆదేశించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల ప్రజలకు చేరువయ్యే విధంగా చేయాలని, వారికి కావలసిన ఫామ్ ఫ్యాండ్స్ , పాడి పశువుల పెంపకం , చేపల పెంపకం , హార్టికల్చర్లో తోటల పెంపకం వంటి పనులు ఎంచుకొవాలని ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందని రైతులకు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి రైతులతో మాట్లాడుతూ వ్యవసాయ సేద్యానికి భూగర్భ జలాలు అందుబాటులో ఉన్నాయని నేల రకాన్ని బట్టి రకరకాల పంటలు వేయాలనికలెక్టర్ సూచించారు. ఉత్సాహం కలిగిన రైతులు వారికి అవగాహన ఉన్న పంటలు,పాడి,ఫిష్ ఫ్యాండ్ తదితర జీవనోపాధి కై ఉపాధి అవకాశాలు ప్రభుత్వం కల్పిస్తుందనిఆయా శాఖల సంబంధిత అధికారులతో క్షేత్ర స్థాయి లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు అయితే ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉంటాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం చాపల బండ తండ లో ఈజీఎస్ పథకం క్రింద నాగపురి రాజేందర్ అనే రైతు ఎకరం భూమిలో వేసిన డ్రాగన్ ఫ్రూట్ పంటను పరిశీలించి, సాగు విధానాన్ని తెలుసుకొని జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. రాబోయే రోజుల్లో వ్యవసాయ రంగంలో మరింతగా ముందుకెళ్లాలని రైతుకు సూచించారు.ఉపాధి పనులలో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కౌశల్యా దేవి జడ్పిసిఇఓ రాం రెడ్డి, ఎంపీడీవో అరుంధతీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఆదర్శలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

కాటారం, ఫిబ్రవరి 28, మేజర్ సూర్య న్యూస్: సర్. సి.వి రామన్ జయంతి సందర్భంగా శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నూతన ఆవిష్కరణలు, సైన్స్ ఎగ్జిబిట్లు, సాంస్కృతి ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు విజ్ఞానాన్ని పెంచుకో భవిష్యత్తును తీర్చిదిద్దుకో... జాతీయ సైన్ దినోత్సవం వర్థిల్లాలి నినాదాలుతో కూడిన ఫ్లాకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ కర్ణాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థి స్థాయి నుండే ప్రతి ఒక్కరు శాస్త్రీయ దృక్పథాన్ని అవలవరుచుకోవాలన్నారు.శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని మంచి పనులకు వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ జనగామ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.








## న్యూ కేంబ్రిడ్జి హై స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేట్ డే



కాటారం, ఫిబ్రవరి 28, మేజర్ సూర్య న్యూస్:నేషనల్ సైన్స్ డే పురస్కరించుకొని కాటారం మండల కేంద్రంలోని న్యూ కేంబ్రిడ్జి హై స్కూల్ లో గ్రాడ్యుయేట్ డే , అన్యూవల్ డే నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా పంతకాని సమ్మయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అందరికీ జాతీయ సైన్స్ డే శుభాకాంక్షలు తెలుపుతూ, విద్యార్థులు కష్టపడి బాగా చదువుకోని తల్లిదండ్రులకు విద్య సంస్థకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు, విద్య అనేది తరగని ఆస్తి అని, చదువు తోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుదని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం గ్రాడ్యుయేట్లుగా ప్రమోట్ అయిన ఎల్కేజీ యూకేజీ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమం లో కరస్పాండెంట్ అన్నమనేని సాయి వాణి, ప్రిన్సిపాల్ అన్నమనేని పృథ్వీధర్ రావు, ట్రెస్మా జిల్లా సెక్రెటరీ సంపత్ రావు, న్యూకేంబ్రిడ్జి వ్యవస్థాపకులు తాటి శ్రీనివాస్, ఆదర్శ నగర్ కాలనీ కన్వీనర్ ఆత్మకూరి కుమార్ యాదవ్, బిరెల్లి మహేష్ విద్యార్థుల తల్లిదండ్రులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దేశ అభివృద్ధి లో విజ్ఞాన శాస్త్రం కీలక పాత్ర




**జిల్లా సైన్స్ అధికారి డా. శ్రీనివాస్**

**వంచనగిరి లో ఘనంగా సైన్స్ దినోత్సవం**

**అకట్టుకున్న ప్రదర్శనలు, సైన్స్ రంగోలి**

గీసుగొండ ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య): సీవీ రామన్ రామన్ ఎఫెక్ట్ ను అందించి రోజును పురస్కరించుకుని వరంగల్ జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వంచనగిరిలో శుక్రవారం సైన్సే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిశెట్టి కమల అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా సైన్స్ అధికారి డా. కట్ల శ్రీనివాస్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప చేసిన వ్యక్తుల్లో సర్ సీవి రామన్ అగ్రగణ్యుడని, వైజ్ఞానిక ఆవిష్కరణల్లో భారతీయులకు నోబెల్ రావడం గగనం. అలాంటిది సర్ సీవీ రామన్ ఆ ఘనత సాధించి చరిత్ర పుటల్లో నిలిచారని, అంతేకాదు విజ్ఞాన శాస్త్రంలో నోబెల్ అందుకున్న ఏకైక ఆసియా వాసిగా చరిత్ర సృష్టించారన్నారు .1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ను కనుగొనడంతో ఈ రోజును, భౌతికశాస్త్రంలో సి వి రామన్ చేసిన అపారమైన సేవలకు గుర్తింపుగా ఆయన గౌరవార్ధం ఆ రోజుని జాతీయసైన్స్ దినంగా ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. విద్యార్థులు అంది వచ్చిన అవకాశం లను సద్వినియోగం చేసుకొని ఉన్నత వ్యక్తులుగా ఎదగాలని అన్నారు.

ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయుడు కటంగూరు రాంగోపాల్ రెడ్డి తయారు చేసిన జాతీయ సైన్స్ దినోత్సవం పై కరపత్రం, శాస్త్రవేత్తల పై రూపొందించిన స్వయం అభ్యసన సామాగ్రి ని ముఖ్య అతిథి ఆవిష్కరించారు. సైన్స్ దినోత్సవం నందు విజ్ఞాన శాస్త్రం పై ముగ్గులు గీసిన విద్యార్థులకు, ఉత్తమ ప్రదర్శన లకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు కె మధుకర్, కె హైమావతి, ఎమ్ డి సలీం పాషా,ఎస్ దిలీప్ కుమార్, కె. లక్ష్మయ్య, ఎమ్. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



పాలకుర్తి పిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య)విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని బాల శాస్త్రవేత్తలుగా ఎదగాలని, ప్రపంచ దేశాలలో భారత దేశము శాస్త్ర సాంకేతిక రంగాలలో పురోగమించేలా కృషి చేయాలని అందుకు లక్షత్మకంగా చదివి శాస్త్రవేత్తలుగా కీర్తి గడించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి శోభారాణి విద్యార్థులకు ఉద్బోధించారు. శుక్రవారం సర్ సివి రామన్, రామన్ ఎఫెక్ట్ కనుక్కున్న రోజు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులు అనేక ఎగ్జి బిట్స్ రూపకల్పన చేసి ప్రదర్శించారు. రంగోలి ద్వారా అనేక శాస్త్రీయ భావనలను అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా సైన్స్ టాలెంట్ టెస్ట్ రంగోలి, సైన్స్ ఎగ్స్ బిట్స్, పోస్టర్ మేకింగ్. వంటి ఈవెంట్స్ లలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్ సివి రామన్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో శాస్త్ర అధ్యాపకులు సిహెచ్ అశోక్ కుమార్ ఏ అన్నపూర్ణ, అన్న వజ్జుల నరసింహమూర్తి, మాలతి జయశ్రీ, మరియు సీనియర్ ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్, స్టాప్ సెక్రెటరీ జి బలరాం, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## టిబీ నివారణకు కృషి చేయాలి - మరిపెడ పీహెచ్ సీ వైద్యాధికారి డా. గుగులోత్ రవి నాయక్



మరిపెడ,ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్(సూర్య):టీబీ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,ప్రతి నెల రోగుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని మరిపెడ పీహెచ్ సీ వైద్యాధికారి డా.గుగులోతు రవి నాయక్ అన్నారు.శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆయన వైద్య సిబ్బంది తో నెల వారి సమీక్షా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ ప్రభుత్వం దవాఖాన లో మొదటి మూడు నెలలో నమోదు అయ్యో విధంగా, ప్రభుత్వ దవాఖాన ప్రసవాలు జరిగే చూడాలని,ప్రతి బుధవారం శనివారాల్లో జరిగే పిల్లలకు ఇచ్చే వాక్సిన్ క్రమం తప్ప కుండా ఇచ్చి ప్రతిది ఆన్లైన్ అయ్యేల చూడాలన్నారు.అదేవిదంగా టీబి జబ్బు ఉన్నవారిని గుర్తించి క్రమం తప్పకుండా మందులు వాడేలా చూడాలన్నారు.ఆసంక్రిమిక వ్యాధులైన బిపి,షుగర్, ఉన్నవారికి మందులు అందజేయాలన్నారు. తెలంగాణ డైగ్నోస్టిక్ కి క్రమం తప్పకుండా రక్త నమూనాలు పంపాలన్నారు.అదే విధంగా ప్రతి మంగళవారం, శుక్రవారం నాడు డ్రై డే పాటించాలన్నారు.వేసవి కాలంలో వడదేబ్బ తగలకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామాలలో నిర్వహించాలని,ఓఆర్ఎష్ ద్రావణాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ కృష్ణ, సుదర్శన్,ఆచార్యులు పద్మ, లక్ష్మి,పల్లె దవాఖాన సిబ్బంది అఖిల,ఉపేంద్ర, సిరి,ఝాన్సీ,సతీష్,సాయిశ్రీ, తరణి, సరిత ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# నాగన్నను పరామర్శించిన అంబటి మహేందర్ రెడ్డి,చిలువేరు సమ్మి గౌడ్ పరామర్శ

### రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేత పేదలకు అపన్నహస్తం అందించే నాయకుడు చిలువేరు సమ్మన్న.. కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్



కేసముద్రం,ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ధన్నసరి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కొండ నాగన్న కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ, డయాల సిస్ చేయించుకుంటున్న నేపథ్యంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్, ఓబీసీ సెల్ అధ్యక్షులు శీలం మునీష్ గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ శుక్రవారం నాగన్నను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అంద జేశారు.అనంతరం వారు సంబంధిత వైద్యునితో మాట్లాడి నాగన్న ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, ఆయనకు మెరుగైన వైద్యం అందించేందుకు తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని భరోసా ఇచ్చారు. అవసర మైతే స్థానిక మహబూబా బాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ సహాయ సహకారాలతోఎల్ ఓ సి ఇప్పిస్తామని, బాధితుని కంటి లేజర్ ఆపరేషన్ కు అయ్యే ఖర్చు అందిస్తా మని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండ సురేష్, మాజీ వార్డు సభ్యులు గోపాల నరేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గోపాల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి, కొండ చిన్న వెంకన్న, ఓబీసీ సెల్ ప్రెసిడెంట్ శీలం మునిష్ గౌడ్,జిఎంపిఎస్ కేసముద్రం మండల ప్రధాన కార్యదర్శి తండ మహేష్, నర్రా అశోక్, వేముల శ్రీనివాస్,చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల ఐలయ్య, ఇనగాల సుదీష్ రెడ్డి,పింగిలి నాగరాజు, మాలి మురళి,కొండ శీను, కొండేటి దీపక్,లింగాల అరవింద్,రేసు సాయి, వేల్పుల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# రెడీమెడ్ దుస్తులతో ఉపాధి కోల్పోతున్నాం

### టైలర్స్ అసోసియేషన్ ఆవేదన..



కేసముద్రం,ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ (సూర్య):టైలరింగ్ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న తమకు రెడీమేడ్ దుస్తుల రూపంలో ఉపాధి కోల్పోతున్నామని టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమ విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాయబారపు సురేందర్, కోశాధికారి గట్ల బిక్షపతి అన్నారు. టైలర్స్ డే సందర్భంగా శుక్రవారం కేసముద్రం మునిసిపాలిటీ మార్కెట్ రోడ్ లో కేసముద్రం టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో టైలర్స్ అసోసియేషన్ జెండాను సంఘం అధ్యక్షు డు సోమ విజయ్ కుమార్ ఎగుర వేశారు. కుట్టు మిషన్ సృష్టికర్త విలియం హోవే కు పూలమాల సమర్పించి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టైలర్ ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా మేరు సంఘం జిల్లా ఉపా ధ్యక్షుడు రాయబారపు భూమయ్య, మండల అధ్యక్షుడు రాయబారపు హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి అడప రాజు, కోశాధికారి వెన్ను బిక్షపతి, కేసముద్రం టౌన్ అధ్యక్షుడు రామగిరి శ్రీనివాస్, కీర్తి వీరస్వామి, కొత్తకొండ యాదగిరి, కీర్తి సారంగపాణి, ఎండీ.పాషా, రఫీ, కీర్తి సమ్మయ్య, కీర్తి కొమురయ్య, వెన్ను ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెనుగొండ జడ్పీ హైస్కూల్ లో సైన్స్ వేడుకలు



కేసముద్రం,ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ (సూర్య):జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెనుగొండలో సైన్స్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.వేడుకల్లో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు, క్విజ్, ఉపన్యాస పోటీలను, సైన్స్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాలేరు యాదగిరి మాట్లాడుతూ...భారతదేశ ప్రముఖ శాస్త్రవేత్త , అవార్డు గ్రహీత సివి రామన్ తన పరిశోధనా పత్రాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన ఫిబ్రవరి 28 రోజున జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థులు ప్రతి అవ కాశాన్ని వినియోగించు కుంటూ ఉన్నత శిఖ రాలను అధిరోహించాలని హెచ్ఎం కాలేరు యాదగిరి విద్యార్థులకు సూచించారు. వర్క్ షాప్..జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలోని, విద్యార్థిని విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్ ,ప్రాజెక్ట్స్, సెమినార్స్ పై హ్యాండ్స్ ఆన్ సైన్స్ వర్క్ షాప్ ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో జాతీయ ఇన్నోవేటివ్ టీచింగ్ అవార్డు గ్రహీత,ఇటీవల పాండిచ్చేరిలో జరిగిన జాతీయ సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్న పాఠశాల భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు డాక్టర్ వి.గురునాథరావు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరిస్తూ విద్యార్థిని విద్యార్థులకు పలు అంశాలపై తర్ఫీదును అందించారు. విద్యార్థులచే పలు రకాల సైన్స్ వస్తువులు చేయించి ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన తను రూపొం దించి జాతీయ స్థాయిలో ప్రదర్శించిన బ్లూటూత్ ఆధారిత ఫ్లోర్ క్లీనర్ ను ఉపయోగించి విద్యార్థిని విద్యార్థులకు న్యూటన్ నియమాలు, శక్తి నిత్యత్వ నియమాలను, ఘర్షణ తదితరంశాలపై విద్యార్థిని విద్యార్థులకు బోధించారు. అదేవిధంగా విద్యార్థులకు భవిష్యత్తులో ఇంజనీరింగ్ విద్యలో లభించే వివిధ రకాలైన కోర్సులను వారికి అర్ధమయ్యేలా తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అంజయ్య,గురునాథరావు హుస్సేన్, సత్యం, వెంకట గిరి భీముడు, శ్రీనివాస రావు, మల్లేశం, విజయ్ చందర్, కిషన్,వీరేందర్, రవికుమార్, భాస్కర్ , సి ఆర్ పి స్వాతి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమ సారధి సత్తన్న

మొగుళ్ల పల్లి ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య ) ప్రజల సంక్షేమ సారధి భూపాల్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అని చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపరంగా వచ్చే ప్రతి సంక్షేమ ఫలాలు అర్హులకు అందించే లక్ష్యంగా కృషి చేస్తున్నారన్నారు. అర్హత లేని వారిని ముందు పెట్టి, అనర్హులను ఎంపిక చేసే నైజం ఎమ్మెల్యే ది కాదన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు తమకు కావాలని దురుద్దేశంతో కొంతమంది ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. ప్రజల మధ్య నుంచి పుట్టి నాయకుడు సత్యనారాయణ రావు అని, పేదల సంక్షేమమే ధ్యేయంగా గ్రామాల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేస్తున్నారని అన్నారు. రానున్న కాలంలో ప్రజలే కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తారని, ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మీద అభిమానంతో, ఆయన చేసిన సేవలను గుర్తించుకొని పట్టం కడతారని పేర్కొన్నారు.


## యువత వ్యాపార రంగంలో రాణించాలి

### - జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు



మరిపెడ,ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్(సూర్య):యువత వ్యాపార రంగంలో రాణించాలని దాంట్లో వస్తున్న లాభాల నష్టాలను ఎదుర్కోని నిలబడాలని మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు.శుక్రవారం మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక రాజీవ్ గాంధీ సెంటర్లో శాంతి ఐరన్ %ు% హార్డ్వేర్ షాపును ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు గురి కాకుండా స్వతంత్రంగా ఆర్థికంగా అభివృద్ధి కావడానికి వ్యాపార రంగంలో మంచి లాభాలు వస్తాయన్నారు.రానున్న కాలమంతా ఆర్థిక అసమానతలు ఉంటాయి కానీ వాటిని ధైర్యంతో ఎదుర్కోవాలని సూచించారు. అనవసరంగా అప్పులు పెట్టి ఆర్థిక ఇబ్బందులకు గురికావద్దని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య,మండల అధ్యక్షులు ధరావత్ వెంకన్న, బానోత్ మల్సూర్,అలవాల ఉపేందర్,బుష్పాక ముత్తయ్య,వలస కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బొడ్డు వెంకన్న,ప్రోపరేటర్లు బానోత్ శాంతి మల్సూర్, యాకూబ్,వసంత్,వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.బిఆర్ ఎస్ నాయకులు అజ్మీర హరినాయక్,జర్పుల కాలు నాయక్,మామిడాల మునేష్,తదితరులు ఉన్నారు

## పులిగిల్ల ప్రాథమిక పాఠశాల లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు





నడి కూడ ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ సూర్య: నడి కూడ మండలం పులిగిల్ల ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. . సందర్భంగా వారు మాట్లాడుతూ సివి రామన్ భారతదేశానికి చెందిన భౌతిక శాస్త్రవేత్త సివి రామన్ కు నోబెల్ బహుమతి రావడం జరిగింది. భారత ప్రభుత్వం అతనిని భారతరత్నతో సత్కరించింది. అతని పరిశోధన పత్రాన్ని ధ్రువపరిచిన రోజు జాతీయ సైన్స్ దినోత్సవంగా భారత ప్రభుత్వం ప్రకటించింది. ఈ సందర్భంగా ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సైన్స్ డే ను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. అని అన్నారు ఈ సందర్భంగా పాఠశాలలో సైన్స్ యొక్క ప్రాముఖ్య గురించి ప్రధానోపాధ్యాయులు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్, ఉమా, పద్మ, కవిత, నిరోషా మరియు అంగన్వాడి టీచర్లు మరియు ఏపీసీ చైర్మన్ పబ్బసరిత పాల్గొనడం జరిగింది

# సర్వాయి పాపన్న సేవలు ఎనలేనివి

### - అలుపెరుగని పోరాట యోధుడు పాపన్న

### - విగ్రహ దాత బయ్య సోమయ్య

మరిపెడ,ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్(సూర్య):అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన మహనేత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, దేశ స్వాతంత్ర్య పోరాటానికి ఊపిరిలుదిన త్యాగశీలి పాపన్న అని గుండెపుడి గౌడ నాయకుడు బయ్య సోమయ్య అన్నారు. శుక్రవారం మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.తొలుత గ్రామ గౌడ పెద్దలతో కలిసి సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించి అనంతరం విగ్రహానికి పూల మాలలు వేసి పాపన్న దేశ ప్రజల కోసం చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం గ్రామంలో గౌడ కులానికి చెందిన మహిళలు కాటమయ్య పండుగ సందర్భంగా జల బిందెలను ఆలయానికి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో తన జాతి కోసం ప్రాణ త్యాగానికై సిద్దపడ్డాడని,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నాడు ఆంగ్లేయులతో పోరాటాలు చేసిన మహనియుడు పాపన్న అని కొనియాడారు. అలాంటి మహనియుడి విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేయటంతో యువతకు స్పూర్తి లభిస్తుందన్నారు.ఈ సందర్భంగా గౌడ కులస్తులు విగ్రహ దాత బయ్య సోమన్నను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నాయకులు అలాగే విగ్రహ దాత బయ్య సోమన్న, గౌడ కుల అధ్యక్షులు



రేఖ శ్రీనివాస్,పెద్ద గౌడ్ బోడపట్ల రవి,గౌరవాధ్యక్షుడు బోడపట్ల సుధాకర్,ప్రధాన కార్యదర్శి రేఖ ఉప్పలయ్య, ఉపాధ్యక్షుడు బోడపట్ల శ్రీనివాస్,సారకొల్ల గౌడ్, రేఖ వెంకన్న,సోమ గాని శ్రీనివాస్, విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు రేఖ ప్రవీణ్ కుమార్,రేఖ నరేష్, సోమగాని గణేష్,రేఖ ఉప్పలయ్య,బయ్య గణేష్, రేఖ లింగస్వామి,పులుసు మల్లేష్,బోడపట్ల లింగన్న, గుండగాని క పుల్లయ్య, గుండగాని రంగనాథ్, లింగాల వెంకన్న,పులుసు మహేష్,బోడపట్ల అశోక్, గుండగాని వీరన్న,రేఖ వెంకన్న,బుడిగ మల్సూర్, బయ్య పిచ్చయ్య,రేఖ సురేష్,తదితరులు పాల్గొన్నారు

# సైన్స్ తోనే సమాజ ప్రగతి-హెచ్ఎం బండారు నరేందర్






కేసముద్రం,ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం కల్వల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాలహాసైన్స్ ఉపాధ్యాయులు వేముల నాగేందర్, ఆర్ బిక్షపతి ,కే రాములు,మార్గం శ్రీనివాస్ , ఆధ్వర్యంలో పాఠశాలలోహావిద్యార్థులకు వ్యాస రచన, చిత్ర లేఖనం ,ఎగ్జిబిట్ల ప్రదర్శనను ఏర్పాటు చేశారు.సైన్స్ పరికరాలను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు.రంగవల్లి, క్విజ్ వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు బండారు నరేందర్ మాట్లాడుతూ..సైన్స్ తోనే సమాజ ప్రగతి సాధ్యమ వుతుందని,శాస్త్రవేత్తలు ఎంతో శ్రమించి ఎన్నో ఆవిష్కరణలు చేయడం వల్లనే మానవుడు తన సుఖమయ జీవనాన్ని కొనసాగిస్తున్నాడని పేర్కొన్నారు.విద్యార్థులందరూ శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలని,నిరూపణ లేని వాటిని గుడ్డిగా నమ్మవద్దని,మూఢ నమ్మకాలను నిర్మూ లించాలని తెలిపారు. విద్యార్థులు సైన్స్ పుస్తకాలు చదవాలని, పాఠ్యాంశాలలోని ప్రయోగాలను చేయాలని, విద్యార్థులకు పిలుపు నిచ్చారు. నోబెల్ బహుమతి గ్రహీత భారతరత్న సర్ సివి రామన్హా కనిపెట్టినహా రామన్ ఎఫెక్ట్ ను అందించిన రోజు ఫిబ్రవరి 28,కనుక ఈ రోజునే జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటామనిహాహెచ్ఎం బండారు నరేందర్ తెలియజేశారు.వివిధ పోటీలలో నెగ్గిన విద్యార్థు లకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆర్. ఏకాంబరం,బెతి సత్య నారాయణ,తండ సదానందం,ఎం. యకాంబ్రం,వి.రాజేంద్ర చారి,బి.బాలషౌరెడ్డి, వి.రాము,కే.పార్వతి, ఎండి జుబేర్ అలీ, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్,జి.నాగరాజు,ఏ లింగయ్య, సీఆర్పి ఉదయ్,ఏ.సునీల్,ఆఫీస్ సబార్డినేట్ యు.నవీన్, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి లో భేటి బచావో- భేటి పడావో దశాబ్ది ఉత్సవాలు..





నడి కూడ ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ సూర్య:నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో శుక్రవారం భేటీ బచావో - భేటీ పడావో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జిల్లా మహిళా సాధకారతకేంద్రం అధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ అద్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ వన్నం స్వర్ణలత,మాట్లాడుతు ఉమెన్ హెల్ప్ లైన్ 181 మరియు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గురించిఅలాగే లింగ సమానత్వంలింగ వివక్షత,లైగింక నేరాల నుంచి పిల్లల్ని రక్షించే చట్టం గురించి,సేఫ్ టచ్ %ు% అన్సేఫ్ టచ్ గురించి వివరించారు.ముఖ్యంగా మగ పిల్లలు,ఆడపిల్లని గౌరవించాలి. వారికి ఏదైనా సమస్య వుంటే వారికి అండగా నిలవాలని, ఆడ, మగ అనే తేడాలు చూపకుండా ఉండాలని, చిన్నతనం నుంచి మంచి విలువలు నేర్చుకుని భవిష్యత్లో మంచి పౌరలుగా ఏదగలని, ఆడపిల్లల పైన , స్త్రీల పైన, జరుగుతున్న దాడులువారికి వుండబడిన హక్కుల గురించి స్కూల్ పిల్లలకు వివరిస్తూ ,మీరు సమాజంలో ఆడపిల్లలకు జరుగుతున్నటువంటి లింగ సమానత్వం ,లింగ వివక్షతకు , హింసలకు గురి కాకుండా, ధైర్యంగా , ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలను , వారికి పెంపొందించుకొనే విధంగా వారిలో ఆత్మ స్థైర్యాన్ని పెంచడంతో పాటు ఆ విధంగా మీరు సిద్ధం కావాలని చెప్పారు.ఇది ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉందనీ అన్నారు. పాఠశాల ఆవరణలో అమ్మాయిలతో ప్లాంటేషన్ డ్రైవ్ కూడా చేసినారు.

ఈ కార్యక్రమంలోజిల్లా మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ మెరుగు మానస, పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవ, బత్తుల రవీందర్ , అంగన్వాడీ టీచర్లు భీముడి లక్ష్మీ, నందిపాటి సంధ్య , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వికలాంగుడికి బాసటగా డోర్నకల్ సిఐ రాజేష్ అభినందిస్తున్న ప్రజలు

డోర్నకల్ ఫిబ్రవరి 28: మేజర్ న్యూస్ (సూర్య)కురవి శ్రీ వీరభద్రస్వామి సన్నిధిలో మహాశివరాత్రి పురస్కరించుకొని ఓ దివ్యంగుడు దేవుడి దర్శించుకొనుటకువచ్చాడు.అప్పటికే భక్తులు భారీగా క్యూ లైన్ లో వేచియున్నారు. భక్తసంద్రంలో చిక్కుకున్న ఆ దివ్యాంగుడిని గమనించిన డోర్నకల్ సీఐ రాజేష్ నాయక్ వీఐపీ గ్యాలరీ గుండా తీసుకెళ్లి దర్శనం జరిపించారు.ఆ దృశ్యాన్ని చూసిన భక్తజనం సీఐ రాజేష్ ని అభినందనలతో ముంచెత్తారు.

## విద్యార్థులు పాఠశాల స్థాయి నుండిశాస్త్రీయ దృక్పథాన్నిఅనుసరించాలి .ప్రధానోపాధ్యాయులు ఏవి సంజీవరావు



నెల్లికుదురు ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్(సూర్య) విద్యార్థులు పాఠశాల స్థాయి నుండిశాస్త్రీయ దృక్పథాన్నిఅనుసరించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏవి సంజీవరావు అన్నారు.శుక్రవారం మండలంలోని నైనాల గ్రామ ఎంపియుపిఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సంజీవరావు ఆధ్వర్యంలోజాతీయ సైన్స్ డే ని ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులుఎలక్ట్రిక్ పరికరాలు అయస్కాంతం సహాయంతోవిద్యుత్ తయారు చేయడం,నీటికీ ఊర్ధ్వముఖ,అధోముఖపీడనం ఉందని తెలిపేప్రయోగం,అగ్నిపర్వతం ఎలా సంభవిస్తుందోప్రయోగాత్మకంగా వివరించడం ఎంతగానో ఆకట్టుకుందని అన్నారు.పాఠశాల స్థాయి నుండిశాస్త్రీయ దృక్పథం అలవరిస్తేశాస్త్రజ్ఞులుగా దేశానికి కీర్తిని తెస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు సోమయ్య,రాంబాబు,రాజు, యాకుబ్,రాకేష్,రాజన్నలతోపాటుఆఫీస్ సబార్డినేట్ సమ్రిన్ తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ప్రదర్శనలో విద్యార్థులప్రతిభ అభినందనీయం ఎంఈఓ రాందాస్ విద్యార్థుల కోసం వాటర్ ప్లాంట్ సమకూర్చినరిటైర్డ్ హెచ్ఎం సంపత్ రావు



నెల్లికుదురుఫిబ్రవరి 28 మేజర్ న్యూస్(సూర్య) సైన్స్ ప్రదర్శనలో విద్యార్థులు కనబరిచిన ప్రతిభ అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి రాందాస్ అన్నారు.శుక్రవారం మండలంలోని మేచరాజుపల్లి గ్రామఉన్నత పాఠశాలలోపూర్వపు రిటైర్డ్ హెచ్ఎం సంపత్ రావుసమకూర్చిన వాటర్ ప్లాంట్ ను,సైన్స్ ప్రదర్శననుపాఠశాల హెచ్ఎం మంగతాయ్ తో కలిసిమండల విద్యాశాఖ అధికారి రాందాస్ ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూనేటి సమాజంలో సైన్స్ ప్రాధాన్యతను వివరిస్తూవాటికి అనుగుణంగావిద్యార్థులు కృత్యాలు ప్రదర్శించేలావిద్యార్థులనుతీర్చిదిద్దారని అన్నారు.పూర్వపు హెచ్ఎం సంపత్ రావు విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సుమారు 32 వేల వ్యయంతోనూతనంగా వాటర్ ప్లాంట్ ని సమకూర్చడంఅత్యంత గొప్ప విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు శశి కుమార్,స్వామి,కరుణాకర్,హరిసింగ్,జనిత,రాజు,మధుకర్,చంద్రయ్య,రజి త,స్వప్న,శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞానమే ప్రగతి





తరిగొప్పుల, ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరిగొప్పుల లోజాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల్లో సృజనాత్మకతను సైన్స్ ప్రావీణ్యతను పెంచి,భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలనే సదుద్దేశ్యంతో,విద్యార్థులలో దాగి ఉన్న విజ్ఞానం పట్ల ప్రతిభను వెలికి తీసేందుకు పాఠశాల స్థాయి సైన్స్ సంబరం అత్యంత వైభవంగా జరిగాయి. సైన్సు రంగంలో ఎవరూ చేయలేని సాహసాలను అత్యంత సునాయాసంగా చేధించి ప్రపంచ వినువీధిలో మన దేశ పతాకాన్ని రెపరెపలాడించి,వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్ ను శక్తివంతంగా చూపించిన ప్రతిష్టాత్మక భారతరత్న అందుకున్న తొలి విజ్ఞాన కెరటం నోబెల్ బహుమతి గ్రహీత సర్ సీవి రామన్. పాఠశాలలో సైన్స్ రంగోలి, ఎగ్జిబిషన్ మరియు క్విజ్ వంటి కార్యక్రమాలలో విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్హహోమాట్లాడుతూ చదువు ఎంత ముఖ్యమో , పరిశోధనలు చేయాలనే జిజ్ఞాస అంతే ముఖ్యమని,శాస్త్రీయ ఫలాలు ప్రతి సామాన్యుడికి అందాలని తెలిపారు.సైన్సు ప్రాధాన్యతను వివరించి విద్యార్థులలో స్ఫూర్తిని రగిలించి భారతీయ యువ శాస్త్రవేత్తలుగా మారే అభిరుచిని కలిగించాలని,రాబోయే తరం మరిన్ని ఆవిష్కరణలకు సంసిద్ధం కావాలంటే విద్యార్థి దశ నుండే సైన్స్ పట్ల భౌతిక నియమాల పట్ల ఆసక్తి కలిగించాలని,నిత్య జీవితంలో మానవులకు ఎన్నో సమస్యలు ఎదురవుతాయని, వాటిని సైన్స్ పద్ధతిలో పరిష్కరించినపుడే ప్రగతి సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాలెపు విజయ, గాదె జోసెఫ్ బేబి, ఆవుల అమర్నాథ్,దొంతుల శ్రీనివాస్,గూడ నాగరాణి,తెజావత్ శ్రీనివాస్, నాగవెల్లి అనిత, అజహర్ సుల్తానా, మారోజు కవిత శ్రీ, పుప్పాల సుమలత, ఎం రవి, పాకాల కుమారస్వామి, గొపగొని సంధ్య ,కౌడ లక్ష్మీనారాయణ,జంగ బాబు, తాడికొండ మహాలక్ష్మి, కన్నారపు అనూష, కరుణ,ఆర్ట్ టీచర్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం..





## ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి పోచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం హాజరైన మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి

పరకాల రూరల్ ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రజాపాలన ప్రభుత్వంలోనే ప్రజలకు న్యాయం జరుగుతూ సంక్షేమ పథకాలు అందుతాయని పరకాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మండలం పోచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం గ్రామ కమిటీ అధ్యక్షులు నీరటి అశోక్ అధ్యక్షతన ఏర్పాటైన చేయనైనది ఈ సమావేశానికి పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి. మండల సమన్వయ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కట్కూరి కాంగ్రెస్ కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ పోచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేసి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై గ్రామ ప్రజలకు వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. పోచారం గ్రామంలో ఇప్పటివరకు ఐదు కోట్ల 74 లక్షల నిధులు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మంజూరు చేయడం జరిగిందని నిధులు మంజూరు పై గ్రామ అభివృద్ధి పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ఉచిత కరెంటు సబ్సిడీ గ్యాస్ నూతన రేషన్ కార్డ్స్ వరి ధాన్యానికి బోనస్ ఇలాంటివి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని ఇవన్నీ ప్రజలకు తెలిసేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో కావాల్సిన అభివృద్ధి పనులు పై ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ దాసరి బిక్షపతి మండల సమన్వయ కమిటీ సభ్యులు అల్లం రఘు నారాయణ, నలుబోలు కిష్టయ్య, బొజ్జం రమేష్, పల్లెబోయిన శ్రీనివాస్, కొత్తపల్లి రవి, కొలిపాక చందు, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పోచారం గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడ ప్రభుత్వ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

కొత్తగూడ పిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య)విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని బాల శాస్త్రవేత్తలుగా ఎదగాలని, ప్రపంచ దేశాలలో భారత దేశము శాస్త్ర సాంకేతిక రంగాలలో పురోగమించేలా కృషి చేయాలని అందుకు లక్షత్మకంగా చదివి శాస్త్రవేత్తలుగా కీర్తి గడించాలని కళాశాల సైన్స్ అధ్యాపకులు కొర్ర పడతయ్య విద్యార్థులకు ఉద్బోధించారు. శుక్రవారం సర్ సివి రామన్ ఎఫెక్ట్ కనుక్కున్న, రోజు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు, ఈ సందర్భంగా సైన్స్ అధ్యాపకురాలు కుసుమ మేడం సర్ సివి రామన్ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కళాశాలఅధ్యాపకే తరబృందం విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.



### క్రషర్ మిల్లు ను మూయించాలి

### -అక్రమంగా గుట్టలు కొల్లగొడుతున్నా పట్టించుకోని అధికారులు

### -సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి



కురవి ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్ (సూర్య):అనుమతులు లేకుండా అక్రమంగా గుట్టలు కొల్లగొడుతున్న మామూళ్ళ మత్తులో పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకొని, వెంటనే క్రషర్ మిల్లును మూయించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ ప్రతినిధి బృందం కురవి శివారులో అక్రమంగా క్రషర్ నిర్వహిస్తున్న ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ 188 సర్వే నెంబర్ లో ప్రభుత్వం అసైన్డ్ చేసిన భూమిని అక్రమంగా లీజుకు తీసుకొని తమ పట్టా భూమిలో క్రషర్ మిల్లు పెట్టి ప్రభుత్వ గుట్టలను ఎలాంటి అనుమతులు లేకుండా కొల్లగొడుతూ, పంటలు వేసిన రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. సమీపంలో ఉన్న ఏకలవ్య పాఠశాల విద్యార్థులు బాంబుల మూతలతో భయాందోళన గురవుతున్నారని ఆయన అన్నారు. పేదలు వేసుకున్న గుడిసెలకు కూతవేటు దూరంలో ఉండడంతో గుడిసె వాసులు నివాసం ఉండలేకపోతున్నారని, ఇంత జరుగుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడాన్ని తీవ్రంగా పరిగణించి ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని క్రషర్ మిల్లును వెంటనే మూయించివేయాలని కోరారు .కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, కన్నె వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

### స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి.

### అలియబాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం

### హాజరైన మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి



పరకాల రూరల్ ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ సూర్య:పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ పరకాల మండలం అలియబాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం గ్రామ కమిటీ అధ్యక్షులు జంగిలి శ్రీనివాస్ రావు అధ్యక్షతన ఏర్పాటైన చేయనైనది ఈ సమావేశానికి పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి , ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు కార్యకర్తలతో మాట్లాడుతూ అలియాబాద్ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేసి కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ దాసరి బిక్షపతి మరియు సమన్వయ కమిటీ సభ్యులు మాజీ ఎంపీపీ స్వర్ణలత, అల్లం రఘు నారాయణ,నలుబోలు కిష్టయ్య, బొజ్జం సురేష్, పల్లెబోయిన శ్రీనివాస్, కొత్తపల్లి రవి, నీరటి అశోక్,కొలిపాక చందు, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## బైండోవర్ ఉల్లంఘన..ఇద్దరికి లక్ష రూపాయల జరిమాన...

కేసముద్రం,ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల తహసీల్దార్ దామోదర్ మునిసిపాలిటీ పరిధిలోని గిర్ని తండాకు చెందిన బానోతు పద్మ, అమీనా పురం కు చెందిన ఆంగోతు జ్యోతి అనే మహిళలకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున మొత్తం లక్ష రూపాయలను జరిమానా విధించగా వారు చెల్లించారు.గూడూర్ ఎక్సైజ్ సీఐ బిక్షపతి తెలిపిన వివరాల ప్రకారం.మున్సిపాలిటీ పరిధిలోని గిర్ని తండకు చెందిన బానోతు పద్మ అనే మహిళను గతంలో నాటు సారా కేసులలో ముద్దా యిగా ఉండడంతో ఆమెను కేసముద్రం తహసిల్దార్ దామోదర్ ముందు 23-05-2024 న బైండోవర్ చేయటం జరిగిందని, అయితే సదరు బానోతు పద్మ తిరిగి 30-08-2024 న నాటు సారాయి అమ్ముతూ పట్టు పడడం జరిగిందని తెలిపారు.అలాగే కేసముద్రం మండలం అమీనాపురం కు చెందిన ఆంగోతు జ్యోతి అనే మహిళ సైతం గతంలో నాటు సారా కేసులలో ముద్దాయిగా ఉండటంతో, ఆమెను కేసముద్రం తహసిల్దార్ దామోదర్ ముందు 29-04-2024 న బైండోవర్ చేయడం జరిగిందని, అయితే సదరు ఆంగోతి జ్యోతి తిరిగి 22-07-2024 న నాటు సారాయి అమ్ము తూ పట్టు పడటం జరిగిందని తెలిపారు.



బైండోవర్ నియమాలను ఉల్లంఘిస్తూ మళ్లీ నాటు సారా అమ్ముతూ పట్టుబడ డంతో బైండోవర్ నియ మాలను పాటించడం లేదని, ఉల్లంఘన నియమాల కింద సదరు బానోత్ పద్మ,ఆంగోతు జ్యోతి లను కేసముద్రం తహసిల్దార్ దామోదర్ ముందు శుక్రవారం హాజరుపరచగా సదరు మహిళలకు ఒక్కొక్కరికి యాభై వేల రూపాయల జరిమానా విధించడం తో బానోతు పద్మ, ఆంగోతు జ్యోతిలు చేరోయాభై వేల రూపాయల జరిమానా ను ప్రభుత్వ మునకు చాలన్ ద్వారా చెల్లించటం జరిగిందని గూడూరు ఎక్సైజ్ సీ ఐ బిక్షపతి తెలిపారు.ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు నాటు సారా కేంద్రాలపై నాటు సారా ముడి సరుకు రవాణా దారులపై నిఘా పెంచామని,నాటు సారా తయారు చేసిన,అమ్మిన, కొనినా, రవాణా చేసిన, నాటు సారా తయారీకి ఉపయోగించు ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, నాటు సారా తయారీకి వాడే చెక్కర, ఈస్టులను కూడా అక్రమంగా రవాణా చేసిన,నిలువ చేసిన చట్ట పరంగా చర్యలు తీసుకో బడతాయని సీఐ తెలిపారు.స్పెషల్ డ్రైవ్ లో భాగంగా విస్తృతంగా దాడులు నిర్వహించ నున్నామని,చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోను న్నామని ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ బిక్షపతి తెలిపారు.ఈ కార్య క్రమంలో ఎస్ ఐ శీలం రాజేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుల్ సుధాకర్, యుగంధర్, నరేష్, వెంకన్న, బాలకృష్ణ, దేవేందర్, కిషోర్, సాయిరాం, గద్దర్ లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆర్థిక క్రమశిక్షణ చాలా అవసరం





### సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఎస్బిఐ మేనేజర్ రాజేష్

శాయంపేట,ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ సూర్య : శాయంపేట మండల కేంద్రంలోని బాలికల కళాశాల లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా శాయంపేట ఎస్బిఐ మేనేజర్ రాజేష్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఆర్థిక క్రమశిక్షణ చాలా ముఖ్యమని ఈ ఆర్థిక క్రమశిక్షణ రేపటి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాను తీసుకొని పొదుపు చేయాలని సూచించారు.ఇప్పుడు చేస్తున్న ఈ పొదుపే మీ యొక్క భవిష్యత్తు అవసరాల కోసం చాలా ఉపయోగపడుతుందని ఎవరి దగ్గర చేయి చాపాల్సిన పని ఉండదు అని అన్నారు. అదేవిధంగా ప్రస్తుత సమాజంలో ఆర్థిక నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని వాటి నుండి తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు.ముఖ్యంగా అపరిచిత వ్యక్తులు పంపించిన లింక్స్ గాని ఓటీపీలు గాని ఎవరికి షేర్ చేయవద్దని అన్నారు.ఒకవేళ తెలియక సైబర్ నేరాల వలలో పడినట్లయితే వెంటనే గుర్తించి బ్యాంకును గాని పోలీసులను గాని సంప్రదించి ఫిర్యాదు చేయాలని కోరారు.తద్వారా మీకు సహాయం చేయడానికి వీలుగా ఉంటుందని తెలియజేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల హాస్టల్లో సైన్స్ వేర్ నిర్వహించగా విద్యార్థుల యొక్క ప్రతిభను చూసి విద్యార్థులను అభినందించారు.ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు చాలా అదృష్టవంతులని ఈ విద్యా సంస్థలలో చదివే విద్యార్థులే అన్ని రంగాల్లో రాణిస్తారని తెలియజేశారు.

నేను కూడా గురుకుల పాఠశాలలోనే చదివి ఈరోజు బ్రాంచ్ మేనేజర్ గా ఉన్నానని, ఈ పాఠశాలలో చదువుకున్నందుకు నేను చాలా గర్వంగా ఫీల్ అవుతున్నానని, మీరందరూ కూడా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రజిని, పాఠశాల సిబ్బంది, ప్రభుత్వ బాలుర పాఠశాల ఉపాధ్యాయులు, మరియు విద్స్ స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్స్ మారపెల్లి క్రాంతికుమార్, విజయ్, ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

### సైన్స్ పై అవగాహన కల్పించిన ఉపాధ్యాయులు

పెద్దవంగర,ఫిబ్రవరి 28,(సూర్య న్యూస్):మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.సిరి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు శ్రీనివాస్ ఆర్థిక సహకారంతో మండల కేంద్రంలోని ఉన్న ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కృషి విజ్ఞాన కేంద్రం ,మల్యాల శాస్త్రవేత్త డాక్టర్ మాలతి, తొర్రూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నందా దేవి మరియు పల్లె సృజన సీ.ఈ.వో సుభాష్ చంద్ర పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వారు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శించడం జరిగింది. అనంతరం ప్రధానోపాధ్యాయులు బుధారపు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శాస్త్రవేత్త మాలతి మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందాలని, వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలుగా ఎదగాలని, గ్రామీణ ప్రాంతంలో మీ యొక్క సేవలు చాలా అవసరమని తెలియజేశారు. డాక్టర్ నందా దేవి మాట్లాడుతూ విద్యార్థులకి మెడికల్ రంగంలో కావలసిన సలహాలు సూచనలు అందించడం జరిగింది. విద్యార్థులు నిర్వహించిన బ్లడ్ గ్రూపింగ్



పరీక్షలలో ఆసక్తిగా తిలకించడం జరిగింది. అనంతరం ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రాజలింగం, తఖీ పాషా, గౌరీ శంకర్, రమేష్, శ్రీధర్, ముఖేష్, అంజయ్య ,సదయ్య, సారయ్య, సత్యం, ప్రభాకర్, కరుణ, సువర్ణ, హైమ ,మరియు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### నగరంలో నాయి బ్రాహ్మణుల ఆందోళన

### మా కుల వృత్తులను చేపడుతున్న ఇతర కులాలు

### నాయి బ్రాహ్మణుల కుటుంబాల పొట్ట కొట్టదు

### సెలూన్ షాప్ మూసివేసిన

### మైనార్టీ వర్గానికి చెందిన సాబీర్

### అధ్యక్షుడు కస్తూరి సతీష్





వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి28 మేజర్ న్యూస్ (సూర్య) గ్రేటర్ వరంగల్ నగరంలో ఇతర సామాజిక వర్గానికి (మైనార్టీ) చెందిన వ్యక్తులు సెలూన్ షాపు నిర్వాహన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుసుకున్న నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కస్తూరి సతీష్ ఆధ్వర్యంలో పోచమ్మ మైదన్ లో పెద్ద ఎత్తున నగర నాయి బ్రాహ్మణులు ఆందోళన చేశారు.మా జీవనోపాధి అయిన మా కులవృత్తిని ఇతర సామాజిక వర్గానికి చెందిన వారు చేయవద్దని హెచ్చరించారు.ఆ షాపు యొక్క యజమాని ని,షాప్ నిర్వాహకుడు సాబీర్ చేత అందరి సమక్షంలో షాపు నిలిపి వేస్తున్నట్లు ప్రమాణం చేయించారు.ఈ అద్దె షాప్ లో,నగరంలో గాని నేను సెలూన్ షాపు నిర్వహించనని నాయి బ్రాహ్మణులందరి సమక్షంలో షాపు ఓనర్ ముందు సాబీర్ ప్రమాణం చేయడంతో ఆందోళన విరమించారు.ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు కస్తూరి సతీష్ మాట్లాడుతూ మా యొక్క కులవృత్తిని నమ్ముకుని వేల సంఖ్యలో నిరుపేద కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయ.మా పొట్ట కొట్ట వద్దని విజ్ఞప్తి చేస్తూ, నాయి బ్రాహ్మణుల కుల వృత్తులకు ఇతర కులస్తులు రావద్దని ఈ సందర్భంగా హెచ్చరించినారు.ఈ కార్యక్రమం లో జిల్లా నాయి బ్రాహ్మణ కమిటీ సభ్యులు రాజేందర్,దశరథం,సతీష్ కుమార్,మధుసూదన్, సందేటి వేణు,నాగరాజు, కర్ణాకర్,కృష్ణ ,సదానందం, రాజేష్,యుగేందర్,కన్నయ్య, ఉపేందర్ రమేష్ రాజు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే శాయంపేట మండల, గ్రామ పద్మశాలి కుల కమిటీ ఎన్నిక

శాయంపేట, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ సూర్య :పద్మశాలి శాయంపేట మండల కమిటీ ఎన్నిక మరియు శాయంపేట గ్రామ కమిటీ ఎన్నిక అని వార్య కారణాలవల్ల పూర్తి చేసుకోలేకపోయామని తెలంగాణ రాష్ట్ర కార్మిక మినిమం వేజెస్ బోర్డు మెంబర్ బాసని చంద్రప్రకాష్ అన్నారు. గతంలో వాయిదా పడిన కమిటీ ఎన్నికలను శనివారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు శాయంపేట మండలంలోని పద్మశాలి బంధువులందరూ మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం నందు సకాలంలో హాజరై ఎన్నిక పూర్తి చేయుటకు సహకరించగలరని కోరారు.

# మైత్రి మహిళా పొదుపు సంఘం వార్షికోత్సవ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్వప్న సుదర్శన్ రెడ్డి





నర్సంపేట, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట మండలం రాజపల్లె గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నామాల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన మైత్రి మహిళా పొదుపు సంఘం 17వ వార్షికోత్సవ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ స్వప్న సుదర్శన్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూఆర్థిక క్రమశిక్షణ పొదుపు ద్వారానే సాధ్యమవుతుంది, కుటుంబ బాధ్యతలు నిర్వహించే మహిళలు ఐక్యమత్యంతో పొదుపును పాటించడం వలన కుటుంబం తద్వారా సంఘం మరియు గ్రామం అభివృద్ధి చెందుతుంది అని అన్నారు.గత 17 సంవత్సరాలుగా గ్రామా మహిళలంతా కలిసి ఒకే కుటుంబ సభ్యులుగా క్రమశిక్షణతో సంఘాన్ని నడపడం నాకు ఎంతో స్ఫూర్తి ఇచ్చింది అని భవిష్యత్తులో సంఘం మరింత అభివృద్ధి చెందాలని కోరుతూ సంఘ బాధ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మరియు మైత్రి పొదుపు సంఘం బాధ్యులు, గ్రామస్తులు ,మహిళలు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి





### మనవాధ భావజాలం వల్లనే దళితులను విద్యకు దూరం చేసే కుట్ర.

### డిబిఎఫ్ ఆధ్వర్యంలో పాదయాత్ర

హసన్పర్తి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ (సూర్య).రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని,ప్రభుత్వ విద్యను పరిరక్షించుకోవాలనినాణ్యమైన, సమాన విద్యను అందించాలని,విద్య ప్రవేటికరణనకు వ్యతిరేకంగా ఉద్యమించాలనిదళిత బహుజన ఫ్రంట్ ( డిబిఎఫ్ ) అధ్వర్యంలో పాదయాత్ర చేపట్టామని డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ తెలిపారు.శుక్రవారం హసన్పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ నుండి మొదలైన పాదయాత్ర హసన్పర్తి మండల సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.హసన్పర్తి తహసిల్దార్ కార్యాలయంకు పాదయాత్ర చేరుకోని తహసిల్దార్ చల్లా ప్రసాద్ కి విద్యకు 15 శాతం బడ్జెట్ కేటాయించాలని పాదయాత్ర బృందం వినతిపత్రం అందజేసారు.ఈ సందర్భంగా రాష్ట్ర అద్యక్ష,ఉపాధ్యక్షులు రమేష్ కుమార్, చుంచు రాజేందర్ మాట్లాడుతూ.. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా విద్యా హక్కు కల్పించకపొతె దళితులు చదువుకు దూరమయ్యేవారన్నారు. మనువాద భావాజాలంవల్ల దళితులను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పది వేల పాఠశాలల మూసివేతకు వ్యతిరేకంగా పొరాడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం 15 శాతం విద్యకు బడ్జెట్ కేటాయించాలన్నారు.ఎన్నికలహామీల అమలును సక్రమంగా, చట్టబద్ధంగా, చిత్తశుద్దితో అమలు చేసినాణ్యమైన సమానమైన విద్యను అందించాలన్నారు. 24-25 ఆర్ధిక సంవత్సరం బడ్జెట్ లో కేవలం 7 శాతం నిధులు కేటాయించి తమ హామీని తామే తుంగలో తొక్కిందన్నారు. రానున్న బడ్జెట్ లోనైనా ఎన్నికల హామీ ప్రకారం 15 శాతం నిధులు కేటాయించి మాట నిలబెట్టుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కరువై విద్యార్థులు సమస్యల మధ్య చదువులు కొన సాగిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అసర్ నివేదిక ప్రకారం 5.4 శాతం పాఠశాలలో టాయిలెట్స్ లేవని 19 శాతం బడులు పాడుబడ్డాయన్నారు. 27శాతం బాలికలకు ముత్రశాలల సౌకర్యం లేవని అసర్ నివేదిక స్పష్టంగా పేర్కొన్నాదన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అబ్ స్ట్రాక్ నివేదిక ప్రకారం 11.95 శాతం పిల్లలు డ్రాప్ అవుట్ గా మారి బడి బయట ఉన్నారని చెప్పారు.ఒక్క జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో డ్రాపౌట్ సంఖ్య 29 కి పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన అంతర్జాతీయ మోడల్ స్కూల్ లను ప్రతి మండల కేంద్రంలో ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గురుకులాలకు, సంక్షేమ వసతి గృహాలకు పక్కా భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. పాదయాత్ర బృందానికి సామాజిక ఉద్యమకారుడు దుర్గ ప్రసాద్ సంఘిభావం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, రాష్ట్ర మహిళ నాయకురాలు బొౌర సంపూర్ణ, జిల్లా కార్యదర్శులు చుంచు నరేష్, మేకల అనిత, మండల అధ్యక్షులు పసుల దాసు, జిల్లా నాయకులు బౌతు రాధ, గొవిందు అనిత, దోమ కొమురయ్య, 65 వ డివిజన్ అధ్యక్షులు ఇసంపల్లి కిరణ్, నాయకులు అడేపు రమాదేవి, కళ, మరియ, జయ, సరళ, అయిలయ్య, రాజు, కృష్ణ పాల్గొన్నారు.

## ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో సైన్స్ దినోత్సవం





వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి28 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ నగరంలో ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో సైన్స్ దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించారు.శుక్రవారంజాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లోని విద్యార్థులు సైన్స్,గణితం, సాంఘికం,తెలుగు,హిందీ, ఆంగ్లము,కంప్యూటర్, క్రీడలు,సంగీత సాహిత్యాలకు సంబంధించిన పలు రకాల నమూనాలను తయారు చేసుకొని ప్రదర్శించారు.ఈ ప్రదర్శనకు ముఖ్య అతిథిగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన ప్రొఫెసర్ డా: డి. హరనాథ్ తిలకించి, విద్యార్థులు తయారు చేసుకొని వచ్చిన ప్రయోగాలపై ప్రశ్నలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్ .సరితరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శనల వల్ల విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక నైపుణ్యాలలో ఎంతో అభివృద్ధిని సాధిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సెన్స్ విభాగానికి చెందిన క్రాంతి కుమార్,తిరుపతి,సరిత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ డే ఉత్సవాలు

### ముఖ్యఅతిథిగా హాజరైన తహసిల్దార్ నాగరాజు





నడి కూడ ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ డే సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు క్విజ్ పోటీలు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు దొంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నడి కూడ మండల తహసిల్దార్ నాగరాజు హాజరయ్యారు. పాఠశాలలో 51 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉండగా 42 ప్రయోగాలు వర్కింగ్ మోడల్ ప్రయోగాలు విద్యార్థులు చేయడం జరిగింది. వాటిని చూసిన తహసిల్దార్ విద్యార్థులను అభినందించారు విద్యార్థులకు గైడ్ టీచర్స్ గా దొంతుల శ్రీనివాస్ శ్రావణ్ కుమార్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా తహసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ ప్రశ్నించే తత్వం ద్వారా సైన్సు అభివృద్ధి చెందుతుందని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ స్రవంతి. ఉపాధ్యాయులు జయ .శివ చేతన్. శ్రావణ్. సుమలత. సుభాని .శ్రీనివాస్ రెడ్డి. శారద .తిరుపతి .అశోక్.రాజు నాయక్ .శివకుమార్ .కృపమ్మ.కుమారస్వామి.తదితరులు పాల్గొన్నారు .

# నూతన శాస్త్ర సాంకేతిక ఆవిష్కరణ లో యువత గ్లోబల్ లీడర్ గా ఎదగాలి.





### జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కే శ్రీనివాస్.

చెన్నారావుపేట, ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్ (సూర్య ):చెన్నారావుపేట నూతన శాస్త్ర సాంకేతిక ఆవిష్కరణలో యువత విద్యార్థులు గ్లోబల్ లీడర్గా ఎదగాలని జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కే శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్ లో అంతర్జాతీయ సైన్స్ డే పురస్కరించుకొని పాఠశాలలో ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నూతన పరిజ్ఞానంతో కొత్త విషయాలను ఆవిష్కరించాలన్నారు. విద్యార్థులు సైన్స్ పట్ల మరింత ఆసక్తిని పెంచుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ఎగ్జిబిట్లను తిలకించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి బాలకృష్ణ, ఎంపీడీవో శ్రీ వాణి, ఎస్సై రాజేష్ రెడ్డి. ట్రస్మా డివిజన్ అధ్యక్షులు పాశికంటి రమేష్. జిల్లా ఉపాధ్యక్షులు జాంగిర్. మాజీ జెడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి. ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి. ఏఎస్ఐ లక్ష్మాణమూర్తి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయునీలు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ పి ఆర్ ఎక్సలెన్స్ స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు






హసన్పర్తి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ (సూర్య). హసన్పర్తి మండలం ఎల్లాపూర్ వద్ద గల ఎస్ పి ఆర్ ఎక్స్ లెన్స్ స్కూల్ లో శుక్రవారం సివి రామన్ జయంతిని పురస్కరించుకొని టెక్టోపియా - 2025 పేరుతో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వరంగల్ నిట్ భౌతిక శాస్త్ర ప్రొఫెసర్ ఖానాపురం ఉదయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరైనారు. విద్యార్థులు తమ నైపుణ్యంతో తయారు చేసిన భౌతిక శాస్త్రంలో 70 ఎగ్జిబిట్స్ను, రసాయన శాస్త్రంలో 30 ఎగ్జిబిట్స్, జీవశాస్త్రంలో 50 ఎగ్జిబిట్స్ పరిశీలించారు. వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో రైతులు పండించే పంటలకు వర్షాభావ పరిస్థితులను తట్టుకునే విధంగా ఆధునిక పరిజ్ఞానంతో తయారుచేసిన ఎగ్జిట్ బిట్స్ను, జీవ వైవిధ్యంతో తయారు చేయబడిన ఎగ్జిబిట్స్, ఆటోమేటిక్ రైల్వే ఓవర్ బ్రిడ్జి, జంక్ ఫుడ్ తీసుకోవడం వలన కలిగే నష్టాలతో కూడిన ఎగ్జిబిట్స్ లు ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎగ్జిబిట్స్ తయారు చేసిన విద్యార్థులను, వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రొఫెసర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని పరిశోధనలు చేయాలని, ఎక్కడ ఆవిష్కరణలు చేస్తారో అక్కడ అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలతో పరిశోధనల వైపు అడుగులు వేయాలని సూచించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ గౌరీశెట్టి జగన్మోహన్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న శాస్త్రీయ దృక్పథాన్ని, సృజనాత్మకతను పెంపొందించేలా విద్యార్థులకు విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. దేశ పురోగమనానికి విద్యార్థులే కీలకమని, ప్రతి విద్యార్థి జ్ఞానాన్ని పెంపొందించుకుంటూ ఎదగాలని కోరారు. అనంతరం ఎగ్జిబిట్స్ను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శేషగిరిరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు

# కొత్తగూడ లో ఘనంగా ప్రపంచ టైలర్స్ డే వేడుకలు

### కుట్టు మిషన్ వృత్తులు ఉడిగి పోతున్నాయి

### టైలర్స్ జీవితాలు బరువు ఎక్కుతున్నాయి



కొత్తగూడ ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్ (సూర్య) ఫ్యాషన్ ప్రపంచ సవాళ్లు విసురు తున్నాయి. దర్జీ వాల జీవితాలు గడిపేదెలాఅంటూ ప్రపంచ టైలర్స్డే వేడుకలను మేరు సంఘం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొత్తగూడ మేరు సంఘం అధ్యక్షులు గంగాపురపు బిక్షపతి అధ్యక్షతన కుట్టుమిషన్ రూపకర్త విలియమ్స్ హౌవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మహబూబాబాద్ జిల్లా కమిటీ నెంబర్ గూడూరు రాంచందర్ హాజరై వారు మాట్లాడుతూ అది మానవునికి వన్నె తెచ్చిన వృత్తి టైలర్ వృత్తి ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మేరు కులస్థులు ప్రస్తుతం దీన పరిస్థితులలో జీవనం కోన సాగిస్తున్నాయి నేడు రెడీమెడ్ వ్యవస్థ పెరిగి కుట్టుపని పూర్తిగా అంతరించిపోయి మేరు కులస్థులు రోజు వారి కూలి పని చేస్తూ జీవనం కొనసాగించే పరిస్థితులు ఏర్పాడింది కావున నేటి ప్రభుత్వం మేరు కులస్థులను ఆదుకోవాలని వారికీ 50 సంవత్సరాలు పైబడిన వారికీ నెలకి 5000 పింఛన్ ఇవ్వాలని మేరుకులస్థులకుఅదునాథణమైన జుక్కి కుట్టుమిషన్ ఉచితంగా పంపిణి చేయాలనీ ప్రభుత్వ పరమైనయూనిఫామ్ ను ఆయా మండల పరిధిలో ఉన్న మేరు కులస్థులచే ఎలాంటి టెండర్ లేకుండ నేరుగా మేరు కులస్థులచే కుట్టించాలనిమేరుకులస్థులను అన్నిరంగాల్లోవెనుకబడినందున ఇందిరమ్మ ఇండ్లు కూడా మేరు కులస్థులకు ఇచ్చి రాజకీయాపారంగా అన్ని రంగాల్లో కూడా ఆదుకోవాలని కోరనైనది ఈకార్యక్రమంలో పాల్గొన్న మేరు కులస్థులు వరంగల్ జిల్లా కోశాధికారి రామగిరి యాదగిరి స్వామి కొత్తగూడ మండలకార్యదర్శి ధీకొండ నర్సయ్య, కోశాధికారి గూడూరు దుర్గప్రసాద్, సీనియర్ నాయకులు పొడిశెట్టి రవీందర్, గూడూరు గణేష్, గూడూరు రాంనర్సయ్య, మండల కమిటీ మెంబెర్స్ గట్ల శ్రీనివాస్,ధీకొండసాయికుమార్, మాడి శెట్టి సురేష్, అడుప యుగేందర్, పొడిశెట్టి సురేష్ కొత్తకొండ వెంకన్న, శ్రీను, చంద్రదీప్, నితిన్ మరియు అతిధులుఅంభేద్కర్ సంఘం మండల అధ్యక్షులు రాజాం సారంగం,మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లావణ్య వెంకన్న,మాజీ ఎంపిటిసిహలవత్ సురేష్, నేతకానీసంఘం అధ్యక్షులు జిమ్మిడి సంతోష్, బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మానబోయిన వేణు యాదవ్ ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధికార ప్రతినిధి మీడత్తపల్లి యాకయ్య పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం.
## విద్యార్థుల దశ నుండే సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి.
## ప్రధానోపాధ్యాయురాలు జానకి సుమన









నర్సింహుల పేట ఫిబ్రవరి 28 సూర్యా మేజర్ న్యూస్. ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం, విద్యార్థి దశ నుండి సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి, ప్రధానోపాధ్యాయురాలు జానకి సుమన. మండలంలోని పెదనాగారం జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల యందు నేషనల్ సైన్స్ డే ను ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జానకి సుమన అధ్యక్షతన సైన్స్ ఉపాధ్యాయులు భూక్యా నాగేష్ నాయక్ , కొండ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులచే సైన్స్ సంబరాలు నిర్వహించుకున్నారు. సైన్స్ డే లో భాగంగా విద్యార్థిని ,విద్యార్థులు తయారుచేసిన సుమారు 20 ఎగ్జిబిట్లను ప్రదర్శించడం జరిగినది. మరియు డ్రాయింగ్ , వ్యాస రచన , రంగోలి , క్విజ్ , సైన్స్ సెమినార్ తదితర కార్యక్రమాలు నిర్వహించుకున్నారు.వీటిలో ప్రథమ , ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థినీ విద్యార్థులను ఉపాధ్యాయ బృందం బహుమతులతో ప్రోత్సహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జానకి సుమన మాట్లాడుతూ విద్యార్థుల దశ నుండే సైన్స్ పట్ల ఆసక్తి పొంది , శాస్త్ర సాంకేతికాల వైపుకు, పరిశోధనాల వైపు అడుగు పెట్టాలని విద్యార్థులను తెలియపరిచారు . సైన్స్ లేనిది మానవ మనుగడ సాగదని , సైన్స్ తోనే సంపూర్ణమైన సాంకేతికమైన దేశం తయారవుతుందని సీనియర్ సైన్సు ఉపాధ్యాయులు భూక్యా నాగేష్ నాయక్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ బి .లచ్చు, సీనియర్ ఉపాధ్యాయులు డి. సికిందర్ మరియు ఉపాధ్యాయ బృందం నాగేష్ ,నరసింహారెడ్డి , నామ వెంకటేశ్వర్లు , రాజు , బాల వేణు , మహేశ్వరి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయాన్ని పరిశీలించిన జడ్పి సీఈవో









ధర్మసాగర్ ఫిబ్రవరి 28 ( మేజర్ న్యూస్) హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల పరిషత్ కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా పరిషత్ సీఈవో విద్యాలత పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయంలో వివిధ రికార్డులను ఆమె పర్యవేక్షించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ గృహాన్ని ఆమె పరిశీలించారు. మండల కేంద్రంలోని నర్సరీ, త్రాగునీటి అవసరాల కోసం వినియోగిస్తున్న ఓవర్ హెడ్ ట్యాంక్ ను ఆమె సందర్శించారు. అనంతరం మండలంలోని నర్సింగరావుపల్లి గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న ఎనిమిది రిజిస్టర్లను తనిఖీ చేసి గ్రామపంచాయతీ అభివృద్ధిలో సంబంధిత అధికారులు తగిన శ్రద్ధ వహించాలని ఆమె కోరారు. సీఈఓ వెంట స్థానిక ఎంపీడీవో కే అనిల్ కుమార్, డీఇ చందు నాయక్ , ఎంపీఈవో అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు

# మేరు కులస్తులను బి.సి (ఎ) లో చేర్చాలి



## మండల మేరు సంఘం అధ్యక్షులు కీర్తి రాజ్ కమల్
## మేరు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు

పాలకుర్తి పిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య)కుట్టు మిషన్ వృత్తి దారులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన మేరు కులస్తులను బి.సి (ఎ) లో చేర్చాలని మేరు సంఘం పాలకుర్తి మండల అధ్యక్షులు కీర్తి రాజ్ కమల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుట్టు మిషన్ సృష్టి కర్త ఎలియాస్ హోవే జన్మదినం ఫిబ్రవరి 28 తేదీ ని పురస్కరించుకుని శుక్రవారం టైలర్స్ డే వేడుకలను మేరు సంఘం భవనంలో ఏర్పాటు చేయగా కీర్తి రాజ్ కమల్ మేరు కుల దైవం శ్రీ శ్రీ శ్రీ జఠగిరి శంకర దాసమయ్య, ఎలియాస్ హౌ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సమాజంలో కుట్టు మిషన్ వృత్తి పై ఆధారపడిన మేరు కులస్తుల జీవనం రెక్కాడితే డొక్కాడని విదంగా అగమ్యగోచరంగా మారిందని, రెడిమేడ్ దుస్తుల పరిశ్రమలతో బతుకు కుదేలై చాలీ చాలని పనులతో కొట్టుమిట్టాడుతున్న మేరు కులస్తులకు ప్రభుత్వం కమీషన్ ను ఏర్పాటు చేయాలని, తిరిగి చెల్లించని ఋణాలను, వడ్డీ లేని ఋణాలను, అందించాలని, ప్రతి కుంటుంబానికి ఆటో మెటిక్ జుకీ మిషన్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి మండల ప్రధాన కార్యదర్శి కొత్తకొండ వాసు, మండల సహాయ కార్యదర్శి గూడూరు లెనిన్, సంగ వెంకటేశ్వర్లు, గూడూరు నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ బ్యాటరీల దొంగల అరెస్ట్




నల్లబెల్లి ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ సూర్య: నల్లబెల్లి, దుగ్గొండి మండలాల్లో నీ పలు గ్రామాల్లో సోలార్ లైట్లు సంబంధించిన బ్యాటరీల దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు దొంగలను నల్లబెల్లి పోలీసులు పట్టుకున్నారు. నల్లబెల్లి పోలీస్ స్టేషన్ ఆవరణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై గోవర్ధన్ వివరాలు వెల్లడించారు. వృత్తిరీత్యా ఆటో డ్రైవర్ గా పని చేస్తు జీవనం కొనసాగిస్తు ఆటో నడుపుతూ వచ్చే ఆదాయం సరిపోక చెడు వ్యసనాలకు అలవాటు పడిన నలుగురు ఒక ముఠాగా ఏర్పడి బ్యాటరీలు దొంగతనం చేస్తున్నారు. ఈ క్రమంలో నల్లబెల్లి,దుగ్గొండి మండలాల పరిధి గ్రామాల్లో మొత్తం 10 బ్యాటరీలను దొంగిలించారు. ఈ క్రమంలో వారు నల్లబెల్లి మండలం జాతీయ రహదారి శనిగరం మూలమలుపు వద్దకు బ్యాటరీలతో వచ్చారు. విధి నిర్వహణలో భాగంగా నల్లబెల్లి క్రాస్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా బజాజ్ ఆటోలో నలుగురు వ్యక్తులు జాతీయ రహదారి 365 మల్లంపల్లి వైపు వెళ్తుండగా నల్లబెల్లి ఎస్సైని చూసి నిందితులు పారిపోతుండగా ఎస్ఐ తమ సిబ్బంది సాయంతో చాకచక్యంగా అనుమానితులను అదుపులోకి తీసుకుని పంచుల సమక్షంలో విచారించగా వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కొంకపాక గ్రామం అల్లాడి దుర్గ స్వామి, బందంపరతండాకి చెందిన భూక్యా నవీన్, సంగం మండలం తీగరాజు పల్లి గ్రామానికి చెందిన కర్నె అభిలాష్, గూడూరు అరవింద్ లు వివరాలు తెలిపి నేరాన్ని అంగీకరించారు. నిందితుల నుంచి 10బ్యాటరీలతో పాటు బజాజ్ ఆటోను టీఎస్24 టీఏ 1395 ను స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించనునట్లు ఎస్సై తెలిపారు. సమావేశంలో ఎస్ఐ తో పాటు సిబ్బంది వేణు, బాలు, సాయిలు, పూర్ణచందర్, రవీందర్, శ్రావణ్ పాల్గొన్నారు.

## శాస్త్రీయ విజ్ఞానం పై విద్యార్థులకు అవగాహన

## ఘనంగా సైన్స్ దినోత్సవం

## పాఠశాలల్లో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు








భీమదేవరపల్లి, ఫిబ్రవరి 28(మేజర్ న్యూస్ సూర్య):సర్ సివి రామన్ జయంతిని పురస్కరించుకొని భీమదేవరపల్లి మండలంలోని పాఠశాలల్లో శుక్రవారం సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం, ముల్కనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తయారుచేసిన ప్రదర్శనలను రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాములు, జన విజ్ఞాన వేదిక జిల్లా వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి పరిశీలించారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే పరిశీలనాత్మక, ప్రయోగాత్మక, పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అదేవిధంగా గట్లనర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైంటిఫిక్ స్టడీ ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు శాస్త్రీయ అవగాహన సదస్సును నిర్వహించారు. సైంటిఫిక్ స్టడీ ఫోరం ఫౌండర్, ప్రెసిడెంట్ చార్వాక వైజ్ఞానిక శాస్త్ర ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. సివి రామన్ గొప్పతనాన్ని, ఆయన ప్రయోగాలను విద్యార్థులకు తెలియజేశారు. సైంటిఫిక్ స్టడీ ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల సుమన్ దొంగ బాబాలు, దొంగ స్వామీజీలు మ్యాజిక్ ట్రిక్కులతో ప్రజలను ఏ విధంగా మోసం చేస్తున్నారో, మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వివరించారు. విజ్ఞాన శాస్త్రం అభివృద్ధిని, శాస్త్రవేత్తల పరిశోధనల ఫలితాల కోసం వారు చేసిన త్యాగాలను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ జ్యోతి, ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, వెంకటేశ్వర్లు, నరసింహారెడ్డి, రణధీర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారికి కన్నుల పండుగగా వసంతోత్సవం, పుష్పయాగం,డోలారోహణం



పాలకుర్తి పిబ్రవరి 28 మేజర్ న్యూస్ (సూర్య)స్వయంబు శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజున శుక్రవారం సాయంత్రం 7 గంటలకు స్వామివారికి వసంతోత్సవం, పుష్పయాగం, మరియు డోలారోహణం కార్యక్రమాలు అత్యంత వైభవోపేతముగా మేళ తాళాల మధ్య భజన సంకీర్తనల మధ్య వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి వసంతోత్సవము రంగుల పండుగ లాగా అత్యంత వైభవపేతముగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మోహన్ బాబు, సూపర్డెంట్ వెంకటయ్య ఆలయ అర్చకులు దేవగిరి రమేష్ శర్మ, దేవగిరి అనిల్ శర్మ, మత్తగజం నాగరాజు శర్మ, సునిల్, సంతోష్, శ్యామ్ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# జెడ్ పి హెచ్ ఎస్ పొగుళ్లపల్లి పాఠశాలలో,ఘనంగా సైన్స్ డే దినోత్సవ వేడుకలు.





## శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి.

## ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు నెల్లుట్ల భాస్కర్.


కొత్తగూడ ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ,మండలంలోని పొగుళ్లపల్లి జడ్.పి.హెచ్.ఎస్. పాఠశాలలో డాక్టర్ సి.వి రామన్, రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో విద్యార్థులు చాలా బ్రహ్మాండంగా సృజనాత్మకతతో వైవిధ్యంతో నూతన ప్రయోగాలను ప్రదర్శించారు. అనంతరం ముగ్గుల పోటీలలో వారి యొక్క ప్రతిభను చాటుతూ సైన్స్ ఏక ప్రాముఖ్యతను చాటుతూ రంగురంగుల రంగవల్లులు అలంకరించారు. ఆతరువాతజరిగినసమావేశంలో విద్యార్థులు క్విజ్ పోటీ పాటల పోటీ వ్యాసరచన ఉపన్యాస పోటీలలో వీరి వీరిగా పాల్గొని వారి యొక్క సైన్స్ పట్ల వారికి ఉన్న అభిమానాన్ని తెలియజేస్తూ వారి విజ్ఞానాన్ని ఈ సమావేశానికి ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు నెల్లుట్ల.భాస్కర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ నిత్యజీవితంలో సైన్స్ లేకుండా జీవన పరిణామ క్రమం నాగరికత అభివృద్ధి చెందలేదని, ఎవరైతే శాసన విజ్ఞానంలో ముందున్నారు. ఆ దేశాలు మాత్రమే ఇవాళ ప్రపంచ అభివృద్ధిలో గానీ మానవ అభివృద్ధిలో గానీ ముందు వరుసలో ఉన్నాయి .ఆ విధంగా భారతదేశం కూడా సివి .రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ ద్వారా మొట్టమొదటి నోబెల్ ప్రైజ్ ను గెలుచుకున్న మొదటి,భారతీయుడు,మొదటి ఆసియా వాసిగాను పేరు ప్రఖ్యాతలు గడించారు వారు వేసిన పునాది ద్వారా ఇవాళ దేశం అనేక రంగాలలో సైన్సును ఉపయోగించుకొని అభివృద్ధి చెంది వాళ్ళ చంద్ర ఎంతో సహాయాన్ని కూడా చేపట్టడానికి ముందున్నదని, శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు చాలా శ్రమకోర్చి వారికి ఉన్న జ్ఞానాన్ని విద్యార్థులకు పంచుతూ పై కార్యక్రమాలు అన్ని విజయవంతం కావడం కొరకు ఎనలేని కృషిచేసిన సైన్స్ ఉపాధ్యాయులు ఎండి భాషా మియా ఓ సాంబయ్య,ఎం సూరయ్య,ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం ఈ సందర్భంగా అభినందించారు. అనంతరంసైన్సుఉపాధ్యాయులు ఓసాంబయ్యమాట్లాడుతూ సైన్స్ విలువనుతెలుసుకోవడం ప్రజలందరూ బాలు వారి రంగాలలో అభివృద్ధి చెందాలని తెలియజేస్తూ విద్యార్థులుగా సమాజంలో రేపటి భావి భారత పౌరులుగా ఎంతో ఉన్నతమైన ప్రగతిని శాసన విజ్ఞానం ద్వారా సాధించాలనితెలియజేశారు .అనంతరం మరొక ఉపాధ్యాయుడు మాట్లాడుతూ ఎండి పాషా మీయ మాట్లాడుతూ సైన్స్ ద్వారా మాత్రమే మానవాళి అభివృద్ధిచెందుతుందని ,సైన్స్ నిరుపితమైనదని, ప్రయోగాల ద్వారా మాత్రమే సైన్స్ నిరూపిస్తుందని సైన్స్ ప్రకృతిలో నుండి అనేక మార్పులకు లోన్ అవుతుంది.అనంతరం ఏం సూరయ్య ఉపాధ్యాయులు మాట్లాడుతూ సైన్స్ లేని జీవితం వృధా అని సైన్స్ లేకుండే ప్రగతి ఉండదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఈ నర్సయ్య, సీనియర్ ఉపాధ్యాయులు ఎం. సుమన్ ఎం .రాజ్ కుమార్ సి హెచ్.బేబీ. ఏం మాధవి టి .బిక్షపతి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎనుమాముల బిసి కాంగ్రెస్ మహిళా కమిటీ ఎన్నిక



వరంగల్ టౌన్, ఫిబ్రవరి 28 ,మేజర్ న్యూస్ సూర్య, నగరంలోని 14 డివిజన్ ఎనుమాముల గ్రామపంచాయతీ ఆవరణలో వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు శుక్రవారం ఏనుమాముల గ్రామంలో బిసి గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. 14 డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో నూతన కాంగ్రెస్ మహిళా కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షురాలుగా సర్వ్వా భాగ్య, ప్రధాన కార్యదర్శి దామెర ఝాన్సీ ని ఎన్నుకోవడం అనంతరం శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సయ్యద్ ఇంతియాజ్, మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. కార్యక్రమంలో ఏనుమాముల గ్రామ శాఖ అధ్యక్షులు సౌరం చిన్ని, అధ్యక్షులు దామెర ఆనందం, దామెర ప్రవీణ్ , సౌరం మాణిక్యం ,ప్రకాశం, డిపి సామ్యూల్, ప్రభాకర్, అభిషేకం, సౌరం అభిలాష్ దాస్, సౌరం రాహుల్, వర్ధన్, కోకిల సుధాకర్, జోషి, నిరంజన్ ,ఎస్సీ సెల్ అధ్యక్షులు పస్తం శంకర్ ,ఎస్ ఆర్ ఎస్ ఆర్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు మచర్ల స్టాలిన్, బాలాజీ నగర్ అధ్యక్షులు కడెం కుమార్, పురాణం రవి పాల్గొన్నారు

# కెన్యా పర్యటనలో ముల్కనూర్ సొసైటీ అధ్యక్షులు



## సొసైటీ అభివృద్ధిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 28(మేజర్ న్యూస్ సూర్య):కెన్యాలోని మొంబాసా నగరంలో ఈనెల 24 నుంచి 28 వరకు నిర్వహించిన 'అండర్ స్టాండింగ్ ది కెన్యా మోడల్ ఆఫ్ కో-ఆపరేటివ్ అండ్ అగ్రికల్చరల్ సిస్టం' జనరల్ అసెంబ్లీ సమావేశంలో ముల్కనూర్ సహకార గ్రామీణ సొసైటీ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో సహకార రంగం అభివృద్ధి, సహకార జ్ఞానం, సహకార వ్యూహాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కెన్యా సహకార ప్రతినిధులకు ముల్కనూర్ సహకార గ్రామీణ సొసైటీ చేపడుతున్న కార్యక్రమాలను, సంఘం అభివృద్ధి, పనితీరును, రైతులకు సంఘం అందించే సేవలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి వివరించారు. స్టడీ రూట్ లో భాగంగా కెన్యాలో విజయవంతమైన సహకార నమూనాలు, వ్యవసాయ, క్రెడిట్ సహకార సంఘాలచే నిర్వహించబడుతున్న వినూత్న కార్యక్రమాలను, సభ్యుల ఓటింగ్ తో కీలక నిర్ణయాలను తీసుకునే ప్రక్రియలను ప్రవీణ్ రెడ్డి పరిశీలించారు. ఈ సమావేశంలో యన్. సి. డి. సి మేనేజింగ్ డైరెక్టర్, చైర్మన్ పంకజ్ కుమార్ భన్సల్, ఇఫ్కో చైర్మన్ దిలీప్ సంఘానీ పాల్గొన్నారు.